# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 30 నవంబర్ 2025 16 పేజీలు


## ముగిసిన నామినేషన్ల పర్వం



చివరి రోజు అభ్యర్థుల సందడి
భారీగా నామినేషన్ దాఖలు
చేసిన స్వతంత్ర అభ్యర్థులు
విత్ డ్రాల కోసం అభ్యర్థులను
బుజ్జగించే పనిలో పార్టీలు
నేడు నామినేషన్ల పరిశీలన

9లో



# 2న సీఎం రాక
## పకడ్బందీ ఏర్పాట్లు...

కొత్తగూడెం, ప్రభాతవార్త : చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిట్టీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై శనివారం యూనివర్సిటీ ఆడిటోరియం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రతిష్టాత్మకంగా, ఎలాంటి లోపాలూ లేకుండా నిర్వహించేందుకు ప్రతి శాఖ అత్యంత సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని కలెక్టర్ స్పష్టం చేశారు.

- చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

2లో

2లో

## హిడ్మా ఎన్‌కౌంటర్‌కి నిరసనగా.. మావోయిస్టుల బంద్

2లో



కులం లేదు...
కుటుంబాలతో పనిలేదు
సెంకండ్ హ్యాండ్ కార్ల
మాదిరి హక్కులు
మార్చేశారు

## "ససెషన్" తో సర్వం



# మాయం

పినపాక నియోజకవర్గ ప్రతినిధి,ప్రభాతవార్త : బూజు పట్టిన నిజాం కాలం నాటి చట్టాలతో రెవిన్యూ శాఖ బ్రష్టు పట్టింది.. కొత్త చట్టం తో కళంకం పట్టిన రెవిన్యూ వ్యవస్థను శాశ్వతంగా ప్రక్షాళన చేస్తాం అంటూ అలనాటి దాన వీర శూర కర్ణ సినిమాలో కర్ణ పట్టాభిషేకం సందర్భం గా మహానటుడు ఎన్‌టిఆర్‌ను గుర్తు చేసేలా డైలాగులు వల్లించి తయారు చేసిన తెలంగాణ ప్రభుత్వ నూతన భూ చట్టం "ధరణి" సాక్షిగా అప్పటి వరకు తెరచాటుతో దొంగతనంగా జరిగిన భూ కుంభకోణాలకు దొర దారులు వేసింది.

ఒంటెద్దు పోకడలతో సీనియర్ నాయకుల అసహనం
సమన్వయ లోపంతోనే గత ఎన్నికల్లో ఓటమి
నియోజకవర్గ ఇన్చార్జిలను సైతం లెక్కచేయని వైనం
నియంత పోకడలతో పార్టీకి నష్టం వాటిల్లుతోంది
స్థానిక ఎన్నికల్లో ఇదే పునరావృతం అవుతుందా..?



16లో

# రేగాతో కారుకి ముప్పే...

## కాంతారావుతో బిఆర్ఎస్‌కి లాభామా? నష్టమా?

కొత్తగూడెం, ప్రభాతవార్త: సంయుక్త రాష్ట్రంలో మన అస్తిత్వాన్ని కోల్పోతూ... మన ఉద్యోగాలు... మన నిధులు... మన నీళ్లు... అన్నింటిని మనం అనుభవించకుండా వేరే వాళ్లకు ధారాదత్తం చేస్తున్నారు... మన హక్కులను మనం కాపాడుకుందాం అంటూ తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంతో ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీ ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడి ఒంటెద్దు పోకడలు ఇప్పుడు కారు పార్టీకి ముప్పు వాటిల్లేలా మారాయి... అని పలువురు చర్చించుకుంటున్నారు.

## ఓటు ఉందో.. లేదో?.. ప్రజాస్వామ్యానికి ప్రశ్న

స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ వెనక్కి
పాలకవర్గ సభ్యురాలిగా ఎన్నికైనా.. ఓటు లిస్టులో పేరు గల్లంతు
ప్రజాస్వామ్య హక్కు కోల్పోయిన అభ్యర్థి

2లో

బూర్గంపహాడ్ , ప్రభాతవార్త : బూర్గంపహాడ్ మండలంలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో పంచాయతీ ఎన్నికల నామినేషన్ల సందర్భం గా ఓ స్వతంత్ర అభ్యర్థి అరుదైన పరిస్థితిని ఎదుర్కొన్నారు. సర్పంచ్‌గా పోటీలో నిలవాలని అన్ని పత్రాలు సక్రమంగా సిద్ధం చేసిన అనంతరం ఓటర్ల జాబితా పరిశీలించగా.. తన పేరే లేకపోవడం చూసి ఆశ్చర్య పోయారు.

# సీఎం రాకకు పకడ్బందీ ఏర్పాట్లు...

### చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**కొత్తగూడెం, ప్రభాతవార్త :** చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి "డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిట్టీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై శనివారం యూనివర్సిటీ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రతిష్టాత్మకంగా, ఎలాంటి లోపాలూ లేకుండా నిర్వహించేందుకు ప్రతి శాఖ అత్యంత సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ... డిసెంబర్ 2న మధ్యాహ్నం 2 గంటలకు ఐడిఓసి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్‌లో హెలికాప్టర్ ల్యాండింగ్ ఉంటుందని, హెలిపాడ్ పరిసరాల్లో గ్రీన్ రూమ్ వాహనం, భద్రతా చర్యలు, పరిశుభ్రత వంటి అంశాలను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. స్టేట్ చాంబర్ వద్ద కూడా పరిశుభ్రతను నిర్ధారించి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ శిలాఫలకం వద్దకు చేరుకునే వివిఐపీల రవాణా కోసం మినీ బస్సులు ఏర్పాటు చేసి, ఈ ప్రక్రియను పాల్వంచ తాసిల్దార్ పర్యవేక్షించాలని ఆదేశించారు. శిలాఫలకం వద్ద పూల అలంకరణ, గ్రీన్ మ్యాట్ ఏర్పాట్లు, వీఐపీల ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు ఉండేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవంలో భాగంగా నిర్వహించాల్సిన పూజా కార్యక్రమాల ఏర్పాట్లపై కళాశాల ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సింగరేణి మైనింగ్ కాలేజ్ ఏర్పాటుతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా అభివృద్ధి చెందే వరకు జరిగిన చారిత్రాత్మక ఘట్టాలను ప్రతిబింబించేలా ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాట్లు కూడా ప్రిన్సిపాల్ పర్యవేక్షణలో జరగాలని తెలిపారు. వీఐపీల స్వాగతం మరియు సన్మాన కార్యక్రమాల్లో పాల్గొనబోయే విద్యార్థులు, ప్రొఫెసర్లు ముందుగానే ఖరారుచేయాలని సూచించారు. ఉదయం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లు కూడా చేయాలని సూచించారు. అగ్నిమాపకశాఖ తగిన సంఖ్యలో ఫైర్ ఇంజిన్లను సిద్ధంగా ఉంచి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు హెలిపాడ్, కాన్వాయ్ మార్గం, సభా ప్రాంగణం వద్ద అంబులెన్స్ సేవలు, అత్యవసర వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి తగిన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అంతర్గత రహదారుల మరమ్మత్తులు, అకాడమిక్ బ్లాక్ భవనాల వైట్‌వాష్ వంటి మౌలిక పనులను పంచాయతీ శాఖ అత్యవసరంగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. రహదారులు, వేదిక, సౌండ్ సిస్టమ్ వంటి పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బి శాఖకు ఆదేశాలు జారీ చేశారు. మిషన్ భగీరథ అధికారులు సభా ప్రాంగణం, గ్యాలరీలలో తాగునీటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ శాఖ జనరేటర్లు మరియు నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సూచించారు. సభకు హాజరయ్యే ప్రజలు, విద్యార్థుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక సర్వీసులు నడపాలని సూచించారు. ఇంటర్ కళాశాల, ఐటీఐ, పాలిటెక్నిక్, అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు సభలో విచ్చేలా రవాణా శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు భోజన సదుపాయం మహిళా సంఘాల సభ్యుల సమీకరణ పర్యవేక్షించాల్సిందిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనను ఆదేశించారు. సభా ప్రాంగణం వద్ద పుట్టగొడుగుల పెంపకం, సోలార్ డ్రైయర్, లైవ్లీహుడ్ ప్రాజెక్టులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అనుమతులు రేపటి కల్లానే పూర్తిచేయాలని, డిసెంబర్ 1 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ సంబంధిత శాఖలను ఆదేశించారు. ప్రోటోకాల్ అమలు, వీఐపి ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పర్యవేక్షణలో వ్యవహరించాలని సూచించారు. సమీక్ష అనంతరం కలెక్టర్, ఎస్పీ, అధికారులు కలిసి శిలాఫలకం పరిసరాలు, సభా ప్రాంగణం, వేదిక, రవాణా మార్గాల ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించి, తగిన సూచనలు జారీ చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి పర్యటన ఓ కీలక మైలురాయిగా నిలుస్తుందని, ఈ పర్యటనను ఘనవిజయవంతం చేయడానికి శాఖలు సమిష్టిగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ...

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకుగాను భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి కార్యక్రమం మొత్తం ప్రోటోకాల్‌కు పూర్తిస్థాయిలో అనుగుణంగా సాగేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని విభాగాల సమన్వయంతో బలమైన భద్రతా ప్రణాళికను సిద్ధం చేసిందని పేర్కొన్నారు. సీఎం కాన్వాయ్ ఆగే ప్రతి స్థలం, మార్గమధ్య ప్రాంతాలు, సభా ప్రాంగణం, శిలాఫలకం వద్ద ఏర్పాటు చేసిన వేదికల వద్ద సిబ్బందిని తగిన బందోబస్తుతో మోహరించామని వివరించారు. అలాగే వీఐపీల రాకపోకలకు సంబంధించిన ప్రత్యేక వాహన పాసులు, వాహనాల నిల్వ, ప్రవేశ నియంత్రణ, గేటు నిర్వహణ వంటి అంశాలను ఖచ్చితమైన పరిశీలనతో అమలు చేయనున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సమయంలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఇంటెలిజెన్స్ వింగ్, ట్రాఫిక్ వింగ్, లా అండ్ ఆర్డర్ విభాగాలు పరస్పరం సమన్వయంతో పని చేయనున్నాయని చెప్పారు. సభకు భారీగా వచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ డైవర్షన్లు, పార్కింగ్ ఏర్పాట్లు ముందుగానే ప్రణాళిక చేసినట్టు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# "ససెషన్" తో సర్వం మాయం

### కులం లేదు...కుటుంబాలతో పనిలేదు

### సెంకండ్ హ్యాండ్ కార్ల మాదిరి హక్కులు మార్చేశారు

**పినపాక నియోజకవర్గ ప్రతినిధి,ప్రభాతవార్త :** బూజు పట్టిన నిజాం కాలం నాటి చట్టాలతో రెవిన్యూ శాఖ భ్రష్టు పట్టింది..కొత్త చట్టం తో కళంకం పట్టిన రెవిన్యూ వ్యవస్థను శాశ్వతంగా ప్రక్షాళన చేస్తాం అంటూ అలనాటి దాన వీర శూర కర్ణ సినిమాలో కర్ణ పట్టాభిషేకం సందర్భంగా మహానటుడు ఎన్ టి ఆర్ ను గుర్తు చేసేలా డైలాగులు వల్లించి తయారు చేసిన తెలంగాణ ప్రభుత్వ నూతన భూ చట్టం "ధరణి" సాక్షిగా అప్పటి వరకు తెరచాటు తో దొంగతనం గా జరిగిన భూ కుంభకోణాలకు దొర దారులు వేసింది. పహాణి వ్యవస్థ లో సమూల మార్పులు,కాస్తుదా రు కాలం శాశ్వతంగా తొలిగింపు రెవిన్యూ వ్యవస్థలో అవినీతి ని కొత్త పుంతలు తొక్కించింది. విఆర్ఓల మూలంగానే భూమి హక్కులు ఇష్టారీతిన మారాయి అని గగ్గోలు పెట్టిన ప్రభుత్వ పెద్దలు వారి ఉద్యోగలకే ఎసరు పెట్టి తహసీల్దార్ లకు విచక్షణాధికారాలు కట్టబెట్టి పెద్ద తప్పే చేసింది. ఈ చర్య తో గుడ్డిలో మెల్లగా సాగిపోతున్న రెవిన్యూ వ్యవస్థ శాశ్వతంగా గుడ్డిదయి పోయిందని చెప్పాలి. సిఫార్సులు లేవు,చింతకాయలు లేవు వారికి నచ్చితే చాలు,అడిగినంత ముడితే చాలు పువ్వుల్లో పెట్టి పట్టాలు ఇచ్చేసారు. ఒక్క "ససెషన్" విభాగంతోనే వేలాది ఎకరాల భూములు అన్యాక్రాంతం అయిపోయాయి. సులభతరంగా పట్టాలు మారేందుకు ధరణి లోని ఈ విభాగం అవకాశం కల్పించడంతో తహసీల్దార్ లకు కాసుల వర్షం కురిందనే చెప్పాలి. కులం లేదు... కుటుంబం తో పనిలేదు..పట్టా మార్చితే డబ్బులు వస్తాయి అని చిన్న సమాచారం ఉన్నా పని పూర్తి చేశారు. కాగితాల్లో నే బతికి ఉన్న వారికి పిండాలు పెట్టేసారు. మణుగూరు మండల పరిధిలోని తోగ్గుడెం గ్రామంలో నివాసం ఉంటున్న కొమరం మంగయ్య వారసులకు వారి భూమి వేరే వ్యక్తులకు పట్టాలు మారిన సమాచారం కూడా లేకపోవడం రెవిన్యూ వ్యవస్థ దిగజారుడు తనానికి నిలువెత్తు సాక్ష్యం గా నిలుస్తుంది.తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావానికి ముందు రెవిన్యూ లో జమా బందీ పకడ్బందీగా నిర్వహించే వారు.ఈ విధానానికి ప్రభుత్వం మంగళం పాడటం తో కుటుంబ పెద్ద చనిపోయిన సందర్భంలో విరాసత్ కింద ఆ కుటుంబ వారసులకు దక్కాల్సిన భూమి హక్కులు రెవిన్యూ పెద్దల చేతికి వెళ్లాయి.వారసత్వపు ధరఖాస్తు కార్యాలయం చేరేలోపే దళారులు తమకు నచ్చిన బినామీలకు హక్కుల మార్పిడి చేయించారు. విచక్షణా ధికారాల మాటున తమ విచక్షణ కోల్పోయి బరితెగించి న తహసీల్దార్ లు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది పేద రైతులను వారికి ఉన్న కొద్దిపాటి భూములు లాగేసుకొని మరింత పేదల్ని చేశారు. ఇక ప్రభుత్వ భూములకు లెక్కలేనన్ని పట్టాలు కట్టబెట్టి ఏజెన్సీ ఏరియాలో రియల్ దందాకు కావాల్సినంత ధైర్యం ఇచ్చి రెవిన్యూ పెద్దలు కోట్లాది రూపాయలు పోగు చేసుకున్నారు.ఏజెన్సీ ప్రాంత మైన మణుగూరు లో రాష్ట్ర రాజధానిని మించిన భూ దందా కు రెవిన్యూ అధికారులే కీలక భూమిక పోషించారు.

పట్టణాలు, నగరాల్లో సెకండ్ హ్యాండ్ కార్ల అమ్మకాలకు ఎంత దళారి వ్యవస్థ ఉంటుందో మణుగూరు లో కూడా ప్రభుత్వ భూముల అమ్మకాలకు కూడా దానిని మించిన వ్యవస్థ నడుస్తుంది. అధికారులు, దళారులు కుమ్మక్కు తో ప్రభుత్వ భూములు అమ్ముకుంటు వారి అక్రమాలకు పెద్దాయన అండ ఉందని బహిరంగంగా చెప్పుకోవడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఖచ్చితంగా ఇది ప్రభుత్వ భూమి అని బోర్డ్ పెట్టి రూ 1.50 లక్షల ప్రభుత్వ ధనం తో కంచె ఏర్పాటు చేసిన రెవిన్యూ శాఖ అదే భూమి లో కంది సాగుకు దుక్కి దున్నిన ట్రాక్టర్ సీజ్ చేసి ఎందుకు వదిలేశారో అన్న ప్రశ్న కు సమాధానం లేదు.పోలీస్ స్టేషన్ కు తరలించిన ట్రాక్టర్ కేసు లేకుండానే బయటకు వచ్చిందో ఇప్పటికీ తేలని వైనం.ప్రభుత్వభూమి లో ప్రయివేట్ అమ్మకాలపై అధికారుల మోనానికి అర్థం ఏమిటి? ఇలా వందలాది ప్రశ్నలు మణుగూరు ప్రజల్ని తొలుస్తుంటే రెవిన్యూ శాఖ మాత్రం నిద్రమత్తులో తూగుతుంది. ఇప్పటికయినా పాలకులు కళ్ళు తెరిచి రెవిన్యూ మత్తు వదిలించాలని ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకుని, దొంగ పట్టా రద్దు చేయాలని కోరుతున్నారు

# ఓటు ఉందా? లేదో?.. ప్రజాస్వామ్యానికి ప్రశ్న

### స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ వెనక్కి

### పాలకవర్గ సభ్యురాలిగా ఎన్నికైనా.. ఓటు లిస్టులో పేరు గల్లంతు

### ప్రజాస్వామ్య హక్కు కోల్పోయిన అభ్యర్థి

**బూర్గంపహాడ్ , ప్రభాతవార్త :** బూర్గంపహాడ్ మండలంలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో పంచాయతీ ఎన్నికల నామినేషన్ల సందర్భం గా ఓ స్వతంత్ర అభ్యర్థి అరుదైన పరిస్థితిని ఎదుర్కొన్నారు. సర్పంచ్‌గా పోటీలో నిలవాలని అన్ని పత్రాలు సక్రమంగా సిద్ధం చేసిన అనంతరం ఓటర్ల జాబితా పరిశీలించగా.. తన పేరే లేకపోవడం చూసి ఆశ్చర్య పోయారు. చేసేదేమీ లేక నామినేషన్ వేయకుండా వెనుదిరగాల్సి వచ్చింది.

### గత ఎన్నికలో ఓటు ఉండే.. ఇప్పుడు ఎక్కడ?

వింత ఏంటంటే.. అదే అభ్యర్థి గత సంవత్సరం వార్డు సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఆ సమయంలో ఓటర్ల జాబితాలో పేరు ఉండి.. ఏడాది వ్యవధిలో గల్లంతవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. బాధిత అభ్యర్థి ఈ అంశంపై ఎన్నికల అధికారులకు సోమవారం ఫిర్యాదు చేయనున్నట్లు తెలిసింది.

### అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం

ఈ విషయంపై వివరణ కోరగా స్థానిక సెక్రటరీ బాలయ్య.. అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల జాబితాను మాత్రమే పంచాయతీ ఎన్నికలకు మ్యాపింగ్ చేశామని వెల్లడించారు. అంటే.. పంచాయతీ ఎన్నికల కోసం ప్రత్యేకంగా పరిశీలన చేయకపోవడం వల్లనే ఈ సమస్యలు అని స్పష్టం అవుతోంది. ప్రజాస్వామిక పద్ధతుల్లో ఓటు ఎంత పవిత్రమైన హక్కో తెలుసుకుంటూనే.. అధికారుల తప్పిదాల వలన ఎవరికైనా హక్కు కోల్పోయే పరిస్థితి ఏర్పడటమే బాధాకరం.

### హిడ్మా ఎన్‌కౌంటర్‌కి నిరసనగా..

# మావోయిస్టుల బంద్

**చర్ల, ప్రభాతవార్త :** మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటి సభ్యుడు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి కార్యదర్శి హిడ్మా ఎన్ కౌంటర్ కి నిరసన నేడు మావోయిస్టులు చత్తీస్‌గఢ్ దండకారణ్య బంద్ కి పిలుపునిచ్చారు. ఏపిలోని మారేడుమిల్లి అటవీప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్లో హిడ్మాతోపాటు బార్య రాజే మరో నలుగురు దళ సభ్యులు మృతిచెందిన సంఘటన తెలిసిందే.అయితే హడ్మాతోపాటు మరికొంత మందిని ఈనెల 15 ఆంధ్ర పోలీసులు అదుపులోకి తీసుకొని మారేడు మిల్లి అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి హత్యచేసి ఎన్ కౌంటర్ చిత్రికరించారని మావోయిస్టు పార్టీ మనవ హక్కుల సంఘాల నాయకులు ప్రజా సంఘాలు ఆరోపించారు. ఈ ఆరోపలను నిజం చేకూరేవిధంగా వికల్ప్ పేరిన లేఖ విడుదలైంది. అనారోగ్యంతో విజయవాడ వచ్చిన హిడ్మాను పట్టుకొని చంపారని హిడ్మా నమ్మిన వ్యక్తే పోలీసులకు సమాచారం ఇచ్చి పట్టుపడే విధంగా చేసారనే వాధనలు ఉన్నాయి.ఏది ఏమైనప్పటికీ మావోయిస్టు అగ్రనేత హిడ్మా మృతిచెందడం పార్టీకి కోలుకోని దెబ్బ.మావోయిస్టు ఉద్యమం చివర దశకు చేరిన క్రమంలో అగ్రనేతల మృతి లొంగుబాట్లు పార్టీని కోలుకోని దెబ్బతగిలింది.పార్టీని నడిపించే నాయకుడు లేక ఉద్యమ పార్టీ నిర్వీర్యం కానుందా.. లేక మావోయిస్టులు కొత్త పంధాను ఎంచుకొని ఉద్యమ స్వరూపాన్ని మారుస్తారా అన్న సందేహాలు వ్యక్తం అవుతుండగా హిడ్మా ఎన్ కౌంటర్‌కి నిరసనగా నేడు బంద్ కు పిలుపునిచ్చారు.ఈ క్రమంలో దండకారణ్యంలో కొంత ఉద్రిక్తత వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి.

# మేడారానికి జాతీయ హోదా లేదు...

### జాతీయ హోదా ఇవ్వలేమని తేల్చి చెప్పిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

### కేంద్ర గిరిజన,పర్యాటక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తాం

### జాతీయ హోదా కల్పన అధికార పార్టీ నేతల హామీ నీరుగారినట్టేనా..?

### మేడారంపై కేంద్రానికి చిన్న చూపేందుకంటున్న ఆదివాసీలు.

### గత 10 సంవత్సరాల వ్యయంపై కేంద్రం ఆరాతీస్తున్నట్లు వినికిడి.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారం జాతర కి జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు.ఆసియా ఖండంలోనే అతిపెద్దదైన గిరిజనుల జాతర మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పించాలని పలు వేదికలుగా అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన సంగతి తెలిసిందే.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘ పౌర్ణమి రోజులలో అశేష భక్త జనం మధ్యన మేడారం సమ్మక్క సారలమ్మ ను గిరిజన పూజారులు తమ ఆచార సాంప్రదాయాలతో వనం నుండి గద్దె పైకి తోడుకొని వస్తారు.ఈ మహా జాతరకు సుమారు కోటిన్నర మందికి పైగా భక్తులు హాజరవుతారు. ఇంతటి ప్రఖ్యాతిగాంచిన మేడారం జాతరను జాతీయ పండుగగా ప్రకటించాలని తెలంగాణ ప్రభుత్వం అనేకసార్లు కేంద్రాన్ని కోరుతున్న విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రానికి ఇప్పటివరకు ఎన్నో ప్రతిపాదనలు వెళ్ళినా ఇంతవరకు జాతీయ హోదా లభించలేదు. దేశంలో ఇప్పటివరకు ఏ జాతరకు జాతీయ హోదా ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

# బిఆర్ఎస్, సిపియం కూటమి అభ్యర్థులను గెలిపించండి

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, సిపియం మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి పిలుపు**

**నేలకొండపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:** డిసెంబర్ 14న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో నేలకొండపల్లి మండల వ్యాప్తంగా బిఆర్ఎస్, సిపియం కూటమి బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల సిపియం కార్యదర్శి కె.వి.రామిరెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇరు పార్టీల మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో కేవలం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగిలిన ఏ ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేసి కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల కార్యదర్శి ఎన్నబోయిన శ్రీను, నాయకులు నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదిరెడ్డి, నెల్లూరు లీలా ప్రసాద్, మరికంటి రేణుబాబు, ఎస్కె. హుస్సేన్, నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్, సిపియం పార్టీల కూటమి అభ్యర్థి శీలం వెంకటలక్ష్మి, సిపియం మండల నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, ముందడపు మురళీకృష్ణ, భూక్య కృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, దేగల వెంకటేశ్వరరావు, మధు తదితరులు పాల్గొన్నారు.

# వరి పంట అవశేషాలను తగలబెట్టకుండా రైతులకు అవగాహన

**తల్లాడ, నవంబర్ 29, ప్రభాతవార్త**

జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన తల్లాడలో వరి పంట అవశేషాలను తగలబెట్టకుండా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి రైతులు వరి పంట అవశేషాలను పొలాల్లో తగలబెట్టడం ద్వారా పర్యావరణం, నేల ఆరోగ్యం, ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావాలను కలిగిస్తుందన్నారు. నేల నాణ్యత దెబ్బతినడం,



పంట దిగుబడి తగ్గుదల, పర్యావరణ కాలుష్యం, కీటకాలు, వ్యాధులు పెరుగుదల, అగ్నిప్రమాదాలు తదితర నష్టం వాటిల్లుతుందన్నారు. వరి పంట అవశేషాలను తగలబెట్టకుండా వరి పుల్లును శ్రెడర్ / హ్యాపీ సీడర్ ద్వారా గ్రైండ్ చేసి నేలలో కలపడం, పంట అవశేషాలను కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్‌గా తయారుచేయడం, పశువుల ఆహారంగా వినియోగించడం, బయోగ్యాస్ యూనిట్లకు పంపించడం తదితర ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి జి. శివకుమార్ తదితరులున్నారు.

# సుభాష్ నగర్ మాజీ సర్పంచ్ మిస్సింగ్ పోలీసులకు ఫిర్యాదు

**ఇల్లెందు, నవంబర్ 29, ప్రభాతవార్త:** మండలంలోని సుభాష్ నగర్ పంచాయితీ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీకి చెందిన వల్లాల మంగమ్మ శుక్రవారం రాత్రి నుంచి కనబడటం లేదు. భర్త వల్లాల నరసయ్య, కుమారుడు మణికంఠ తెలిపిన వివరాల ప్రకారం మాజీ సర్పంచ్, సుభాష్ నగర్ ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి వల్లాల మంగమ్మ శుక్రవారం రాత్రి నుంచి కనబడటం లేదన్నారు. ఈనెల 28వ తేదీ రాత్రి నుంచి తన ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని తమ బంధువులు, తెలిసిన వాళ్ళ ఇండ్లలో వాకబు చేశామని, అయినా కానీ ఆచూకీ తెలియడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

ఉదయం ఇల్లందు పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ అయినట్లు ఫిర్యాదు చేశామన్నారు. తమ ఇంట్లో ఎలాంటి గొడవలు లేవని, తాము



ఎవరితో ఘర్షణలు పెట్టుకోమని తెలిపారు. డిసెంబర్ 3న సుభాష్ నగర్ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా వల్లాల మంగమ్మ నామినేషన్ వేయనున్నట్లు తెలుస్తుంది. మాజీ సర్పంచ్ వల్లాల మంగమ్మ మిస్సింగ్ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ హరిసింగ్ నాయక్ దంపతులు సుభాష్ నగర్ లోని మంగమ్మ ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కుటుంబ సభ్యులు సైతం మంగమ్మ ఆచూకీ తెలియకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు హరిప్రియ తెలిపారు.

సర్పంచ్ ఎన్నికల్లో వల్లాల మంగమ్మ గెలుపు ఖాయమని ఈ నేపథ్యంలో రాజకీయంగా ఏమైనా కుట్రలు జరుగుతున్నాయా అనే విషయంపై ఇల్లందులో సర్వత్ర చర్చ కొనసాగుతుంది. ఏది ఏమైనా వల్లాల మంగమ్మ మిస్సింగ్ విషయంపై పోలీసులు సైతం విచారిస్తున్నట్లు సమాచారం. ఇటు మాజీ సర్పంచ్ వల్లాల మంగమ్మ భర్త వల్లాల నరసయ్య సైతం తాము బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై శిక్షణా తరగతులు.

**ఏన్కూరు, నవంబర్ 29, ప్రభాత వార్త** :జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించనున్నారు.దీనిలో భాగంగా.మూడోవ విడత ఎన్నికల లో భాగంగా..మండలంలో గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలపై మండల కేంద్రమైన ఏనుకూరులోని రైతు వేదిక భవనములో ప్రీసైడింగ్ అధికారు లు( పివో)లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేర కు..స్థానిక సంస్థలు ఎన్నికలు..2025 అంశంపై మండలంలోని 25 గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 240మంది ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక ఎన్నికలపై ప్రె సిడెంట్ అధికారులకు స్థానిక ఉపాధ్యాయులు ట్రేనర్ ఆఫ్ ట్రైనీలు(టి.ఓ.టీ) లు



సత్యం..సుజాత హాజరై శిక్షణ కల్పించారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో భాగ్యశ్రీ, ఎంపీఓ జీవీ ఎస్ నారాయణ,ఆఫీస్ సూపర్ డెంట్ కృష్ణ, ఉపాధ్యాయులు హా జరయ్యారు టి ఓటీలు సత్యం..సుజాత సంయుక్తంగా ప్రీ సై డింగ్ అధికారులకు త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల నిర్మాణ గురిం చి అవగాహన కల్పించారు. .ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం మూడవ దశల్లో ఎన్నికలు జరుగుతాయని వారు వివరిం చారు.ఇందులో భాగంగా.. సర్పంచ్..వార్డు సభ్యులు ఎన్నిక.ఎన్నికలు జరుగుతాయని వారు పేర్కొన్నారు.ఇట్టి ఎన్నికలు ఎన్నికల నియమ నిబంధనల ను అనుసరించి ప్రీసైడింగ్ అధికారులు పగడ్బందీగా నిర్వహించాలని వారు సూచించారు.ఓటరు ఓటు వేసే విధానం గురించి వారు సమగ్రంగా వివరిం చారు.ప్రతి ఓటరు ఎడమ చేయి చూపినప్పుడు వేలుకు ఇంకు తప్పని సరిగా పెట్టాలని..తద్వారా మరో ప్రాంతంలోని పోలింగ్ బూతులో ఓటు వేయకుండా నివారణ చేయబడుతుందని వారు వివరించారు.బ్యాలెట్ బాక్స్ ఓపెనిం గ్..సీల్ చేయడం గురించి వారు అవగాహన కల్పించారు.సర్పంచ్..వార్డు స భ్యులకు వేరువేరుగా బ్యాలెట్ పత్రాలు ఉంటాయని..వాటిని ఓటర్లకు వివ రించాలని పివోలకు వారు వివరించారు.

# నేరాలు-దారుణాలు

## రేణుక చౌదరి ని కలిసిన లాజరస్

**తిరుమలాయపాలెం నవంబర్ 29 (ప్రభాత వార్త)**



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్సి విభాగం ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్ శనివారం కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరిని హైదరాబాదు, బంజర హిల్స్ లోని ఆమె నివాసంలో శాలువా కప్పి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. జిల్లాలో రాజకీయ పరిస్థితులు, ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక తదితర కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక గూర్చి ఆమె అడిగి తెలుసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భేదాలు పక్కన పెట్టి సమన్వయంతో అందరూ సమిష్టిగా పనిచేసి అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందేల కృషి చేయాలని ఆమె సూచించారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కార్యక్రమాలలో పాల్గొంటానని ఆమె తెలిపారు.

## కాంగ్రెస్ గెలిచే సీటు పణంగా పెట్టారు

**తిరుమలాయపాలెం నవంబర్ 29 (ప్రభాత వార్త)**



రాజారం గ్రామంలో వింత రాజకీయాలు స్వార్ధ రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ గెలిచే సర్పంచి పదవిను కనీసం 20 ఓట్లు లేని ఎర్రజెండా పార్టీకి మద్దతు పలికి సర్పంచ్ పదవిని అప్పగించడం కాంగ్రెస్ పార్టీని మోసం చేసినట్లే అని అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అప్ప చెప్పడాన్ని మందుల రాజీవ్ ఆరోపిస్తున్నారు. ఎంతో పోరాటాల చరిత్ర గల రాజారం గ్రామంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఎన్ని కష్టాలు వచ్చినా కాంగ్రెస్ జెండాను విడవకుండా ఉన్నందుకు అదే గ్రామానికి చెందిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొందరు స్వార్థ రాజకీయాలకు తెర లేపారు . గత పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి దగ్గర బంధుత్వం ఉన్న రాజారం గ్రామంలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రాజారం గ్రామంలో మొత్తం 1030 ఓట్లు ఉండగా 186 ఓట్లను పొంగులేటికి మెజార్టీ చూపించిన ఘనత రాజారం గ్రామ కాంగ్రెస్ నాయకులకు ఉందని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిని అవలీలగా గెలుచుకునే అవకాశం ఉన్న స్వార్థ రాజకీయాల కోసం ఎర్రజడ్డ పార్టీ వారికి అప్పగించడం తమ మనోభావాలను దెబ్బతీసినట్లు అవుతుందని దీనిని జిల్లా కాంగ్రెస్ నాయకత్వం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులు గమనించాలని రాజారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీని కాపాడాలని తెలిపారు.

## ఇద్దరిపై పోక్సో కేసు నమోదు..

**. సత్తుపల్లి నవంబర్ 29 ప్రభాత వార్త**

మైనర్ బాలికను ప్రేమించుమని వెంట బడి వేధిస్తూ బాలికపై దాడి చేయడంతో ఇద్దరు వ్యక్తులపై ఫోక్సో కింద పోలీసులుకేసు నమోదు చేశారు. సిఐ తుమ్మలపల్లి శ్రీహరితెలిపిన వివరాలు ప్రకారం సత్తుపల్లి పట్టణానికి చెందిన పటాన్ షాకీర్ , షేక్ లాల్ మోలా అలియాస్ షరీఫ్ లు బాలికను పెళ్లి చేసుకోమని వేధించటం బాలికపైదాడి చేయడంతో బాలిక ఫిర్యాదు మేరకు పై ఇద్దరిపై కేసు నమోదు చేసి శనివారం కోర్టుకు రిమాండ్ చేసినట్లు సీఐ శ్రీహరి తెలిపారు.

## బెటాలియన్ కానిస్టేబుల్ గుండెపోటుతో మృతి.

**.. సత్తుపల్లి నవంబర్ 29 ప్రభాత వా ర్త**

మండల పరిధిలోని గంగారం గిరిజన బెటాలియన్ లోవిధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శుక్రవారం రాత్రి ఆకస్మికంగాగుండెపోటుతోమృతి చెందిన సంఘటనజరిగింది. సత్తుపల్లి సిఐ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపిన వివరాలు ప్రకారం సత్తుపల్లి లోని తన ఇంటి సమీపంలో ఖాళీ స్థలంలో శుక్రవారం రాత్రి 10 గంటలసమయంలో నడుచుకుంటూవెళుతున్న బెటాలియన్ కానిస్టేబుల్ నల్లబొయిన హన్మంతరావు, ( 40 ) పీసీ 1176 అక్కడే గుండెపోటు తో కుప్పకూలి పడి పోగా కుటుంబ సభ్యులు వెంటనే సత్తుపల్లి హాస్పటల్ కు తీసుకొని రాగా వైద్యులు పరీక్షించి అప్పటికే చనిపోయినారు చెప్పటం జరిగింది. మృతుని భార్య నల్లబోయిన విజయ ఫిర్యాదు ఇవ్వగాశనివారం కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీహరి తెలిపారు.

# భద్రాచలం పట్టణాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తాం

**-కూటమి సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ**
**-ప్రజా ప్రదర్శన నిర్వహించి నామినేషన్ పత్రాలు సమర్పించిన సిపిఐఎం, బీఆర్ఎస్, జిడిపి కూటమి**



భద్రాచలంటౌన్,ప్రభాతవార్త : కాంగ్రెస్ మతోన్మాద బిజెపి అపవిత్ర పొత్తులతో కూడిన కూటములను చిత్తుచిత్తుగా ఓడించి ప్రజా సంక్షేమం కోసం జత కట్టిన సిపిఐఎం బిఆర్ఎస్ జిడిపి కూటమి అభ్యర్థులను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించి భద్రాచల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సిపిఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పిలుపునిచ్చారు. శనివారం సిపిఐఎం బిఆర్ఎస్ జిడిపి అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి అమరవీరుల స్థూపాల వద్ద అమరజీవి సున్నం రాజయ్య కుంజ బుజ్జి స్తూపాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి బిఆర్ఎస్ కన్వీనర్ సునీల్ అధ్యక్షతన జరిగిన సభలో ఏజే రమేష్ మాట్లాడారు. పుష్కర కాలం తర్వాత భద్రాచలం పంచాయతీకి జరుగుతున్న ఎన్నికలలో నీతివంతమైన పాలన కోసం బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని స్పష్టం చేశారు. రెండుగా చీలిపోయిన కాంగ్రెస్ గ్రూపులలో ఎవరు అసలు ఎవరు నకిలీ యో ఆ పార్టీ కార్యకర్తలకు కూడా తెలియని పరిస్థితి ఏర్పడిందని కేవలం అవినీతి సంపాదన కోసమే కాంగ్రెస్ పార్టీలోని గ్రూపులుగా కట్టి పాకులాడుతున్నారు తప్ప ప్రజా సంక్షేమం కోసం ఏమాత్రం ఆలోచించడం లేదని అన్నారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థి మానె రామకృష్ణ మాట్లాడుతూ ... సిపిఐఎం జిడిపి పార్టీల మద్దతుతో పట్టణ ప్రజల ఆశీర్వాదంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిచి భద్రాచలం సర్పంచిగా పట్టణాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తానని, రెండేళ్లలో కాంగ్రెస్ పాలనలో అవినీతి రాజ్యమేలిందని అక్రమ ఇసుక వ్యాపారం తప్ప స్థానిక శాసన సభ్యులు చేసింది ఏమీ లేదని ఆయన ఆరోపించారు. భద్రాచలం అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికను రచించి అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. రామాలయ అభివృద్ధితోపాటు భద్రాచల పట్టణాన్ని ముంపు నుండి కాపాడుకునేందుకు కరకట్ట పునర్ నిర్మాణ పనులకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సా రెడ్డి, సిపిఐ(ఎం)అభ్యర్థులు బండారు శరత్ బాబు. ఎర్రంశెట్టి వెంకటరామారావు, సున్నం గంగ, కుంజ శ్రీనివాస్ రావు, ఇరపఅనసూయతో పాటు టిఆర్ఎస్ నాయకులు ప్రమోద్ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, రామకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారేలు సంతోష్ కుమార్, డి.సీతాలక్ష్మి ్ర, పట్టణ కమిటీ సభ్యులు లీలావతి, జ్యోతి, అజయ్ కుమార్, కొలగాని రమేష్, చుక్క మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పూజారి రజిత



బూర్గంపహాడ్, నవంబర్ 30, ప్రభాతవార్త: నాగినేని ప్రోలు, రెడ్డిపాలెం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పూజారి రజిత శనివారం 14 వార్డు సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నామినేషన్లు దాఖలు చేశారు. నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ 22 నెలల కాలంలో అందించిన సంక్షేమ పథకాలు, పలు అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో స్థానిక పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎడమ కంటి పిచ్చిరెడ్డి, దుగ్గెంపూడి శేశిరెడ్డి, దారం రామిరెడ్డి, ఎడమ కంటి సుధాకర్ రెడ్డి, కాటం వెంకట్రామిరెడ్డి, నిమ్మల హరీష్, దునుకు రాము, సరోజ, చంచలపు శ్రీను, దారం వెంకట్రామిరెడ్డి ,కందుల రాము ,ముదిగొండ వీరన్న ,పూజారి సర్వేశ్వరరావు ,తదితరులు పాల్గొన్నారు.

## సారపాక టీడీపీ, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గుగులోత్ శివరాంకిషోర్‌నాయక్



సారపాక, ప్రభాతవార్త:: సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి గుగులోత్ శివరాంనాయక్ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... విద్య కుటుంబం నుంచి వచ్చిన నేను ప్రజాసేవ కొరకు ఈ సారి సర్పంచ్ బరిలో నిలుచున్నానని అన్నారు. అనేక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరయ్యానని, వారు పడుతున్న బాధలు నాతో వెల్లబుచ్చుకున్నారని, కావున వారి సమస్యలను పరిష్కారం చేసే అవకాశం వచ్చిందని, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సారపాక అభివృద్ధికి రూ.12కోట్లు తీసుకుని వచ్చారని, దాదాపు రూ.8కోట్ల పనులు పూర్తయ్యాయని, అదేవిధంగా ఐటీసీ కార్మికుల కొరకు ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేశారని, నేను గెలిచిన వెంటనే ఆసుపత్రికి స్థలం కేటాయించే విధంగా చర్యలు చేపడతానని, అదేవిధంగా సారపాకలో చాలా ఇండ్లకు ఇంటి నెంబర్‌లు లేవని, గెలిచిన వెంటనే ప్రతి ఇంటికి ఇంటి నెంబర్లు ఇప్పిస్తానని, డ్రైనేజీ, త్రాగునీరు, సీసీ రోడ్ల అభివృద్ధి రాజీ పడకుండా పనిచేస్తానని అన్నారు. కావున ప్రజలు గుర్తించి ఓటు వేసి గెలిపించాలని, నాకు సహకరించిన మిత్రపక్ష నేతలకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వార్డుమెంబర్‌లుగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నామినేషన్ వేశారు.


## గ్రామపంచాయతీ బరీలో బూసిరెడ్డి అభ్యర్థి భానోత్ రాజి




బూర్గంపహాడ్ ,నవంబర్ 30, ప్రభాతవార్త: బూసి రెడ్డి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి బానోత్ రాజి వార్డు అభ్యర్థులు గా పోటీ చేస్తున్న పలువురు అభ్యర్థులు తొలి దశలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలకు శనివారం నామినేషన్ వేశారు.సూరెడ్డి సందారెడ్డి బలపరిచారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు సభ్యులుగా గాదే పెద్దిరెడ్డి, మద్దెబోయిన నాగమణి, మిరియాల మంగమ్మ, బానోతు శంకర్, తేజావత్ జ్యోతి, బానోత్ భాస్కర్, భానోత్ గణేష్ లతోపాటు పలువురు గ్రామ వార్డులకు సభ్యులుగా నామినేషన్లు దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో దొపాటి రామకృష్ణ దీపంగి రామచందర్ చిలంకూరి భాస్కర్ మారం రామచంద్రారెడ్డి మదమంచి రాజేష్ తదితరులు ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకాన్ని వమ్ము చెయ్యను

**-కోయగూడెం బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ..తుపాకుల రవి**



సారపాక,ప్రభాతవార్త : గతంలో నా సతీమణిని ప్రజలు కోయగూడెం సర్పంచ్ గా గెలిపించారని, ఈ సారి సర్పంచ్ బరిలో బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ ఉంటున్నానని, ప్రజలు తన వెంట ఉన్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చెయ్యనని తుపాకుల రవి అన్నారు. శనివారం బూర్గంపహాడ్ మండలంలోని కోయగూడెం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కొరకు బీఆర్ఎస్ పార్టీ తరుపున తుపాకుల రవి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ .. పంచాయతీ వ్యాప్తంగా ఉన్న సమస్యలపై తనకు అవగాహన ఉందని, గతంలో నా సతీమణి తుపాకుల రామలక్ష్మి సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టాలని, ఇదే తరహాలో ప్రజలు ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. కావున ప్రజలు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అదేవిధంగా వార్డ్ సభ్యుల కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నామినేషన్ దాఖలు చేశారు.ఆయన వెంట పీఏసీఎస్ మాజీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస్ ఉన్నారు. అదేవిధంగా టీడీపీ, కాంగ్రెస్, సీపీఐ బలపరిచిన కుంజా కొండమ్మ నామినేషన్ దాఖలు చేశారు.




## చివరి రోజు వెల్లువెత్తిన నామినేషన్లు



భద్రాచలం టౌన్,ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న సర్పంచ్, వార్డు మెంబర్ల అభ్యర్థిత్వానికి జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియ శనివారం ముగిసింది. ఈ తరుణంలో చివరి రోజు నామినేషన్లు వెల్లువెత్తాయి. సర్పంచ్ అభ్యర్థిత్వం కొరకు శనివారం 9 నామినేషన్లు దాఖలవ్వగా, 20 వార్డులకు గాను 70 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఈ మూడు రోజుల్లో మొత్తం సర్పంచ్ అభ్యర్థిత్వం కొరకు 11 నామినేషన్లు దాఖలవ్వగా, వార్డు మెంబర్ల అభ్యర్థిత్వం కొరకు 98 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఈ నామినేషన్ల ప్రక్రియను భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, పట్టణ సీఐ నాగరాజు తో కలిసి పరిశీలించారు. కాగా సమకూరిన నామినేషన్లను ఎన్నికల అధికారులు పరిశీలించి చివరిగా పోటీ చేసే అభ్యర్థుల జాబితాను డిసెంబర్ మూడో తేదీన మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నారు.




## అక్రమ మద్యం విక్రయాలపై పోలీసుల దాడులు



భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలో అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న బెల్ షాపులపై పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో ఎస్ఐ శ్యాంప్రసాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపంలోని ఒక కటింగ్ షాప్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్టు గుర్తించిన అధికారులు అక్కడ తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో పలు మద్యం బాటిళ్లు లభించగా, వాటిని వెంటనే స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అక్రమ మద్యం విక్రయాలపై ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

## తాళ్ళగొమ్మూరు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పట్టభద్రురాలు తేజావత్ అరుణ

సారపాక, ప్రభాతవార్త : ఎటువంటి రాజకీయ అనుభవం లేకున్నా .. సేవే లక్ష్యంగా ఈ సారి తాళ్ళగొమ్మూరు సర్పంచ్‌గా పోటీ చేస్తున్నానని తేజావత్ అరుణ అన్నారు. శనివారం బూర్గంపహాడ్ మండలం తాళ్ళగొమ్మూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరుపున తేజావత్ అరుణ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. రాజకీయ పరంగా జనాల్లో లేకపోయినా సేవలతో ప్రజలకు దగ్గరయ్యానని, అదే విధంగా ఒక పట్టభద్రురాలుగా యువత చెడు వ్యసనాలకు వైపు మళ్లకుండా వారికి విద్య యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కలిగించి, వారి చదువుకు అనేక విధాలుగా సహకరించి పట్టభద్రులయ్యేందుకు తన సాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా అందరిని సమన్వయం చేసుకుని గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడుపుతానని, కావున ప్రజలు ఈ సారి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అదేవిధంగా వార్డుమెంబర్‌లకై ముత్యాల మాధవి, లేడా సాంబశివరావు, చల్లకోటి సురేష్, బాధావత్ శాంతి, సున్నం రవికుమార్, బూరం అర్జున్, కేశనపల్లి బేబిలు నామినేషన్‌లను దాఖలు చేశారు.



## వేపల గడ్డ వార్డులు మొత్తం ఏకగ్రీవం

**సర్పంచ్ ఎన్నికకు నామినేషన్**



బూర్గంపహాడ్ ,నవంబర్ 30, ప్రభాతవార్త: జిల్లాలోని తొలి గ్రామ పంచాయతీగా ఎనిమిది వార్డులు ఏకగ్రీవం చేసుకున్న ఘనత వేపలగడ్డ గ్రామపంచాయతీ చెందుతుంది.వార్డు, సభ్యులు 8 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో సర్పంచ్ పదవిపై ఉత్కంఠ పోరు నెలకొంది. శనివారం కాంగ్రెస్ అభ్యర్థిగా బొల్లి నిరోషా నామినేషన్ దాఖలు చేశారు మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ బలపరిచారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండలాధ్యక్ష పదవికి రాజీనామా..!

**- కారం శివ**

**అన్నపరెడ్డిపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అన్నపురెడ్డిపల్లి మండలాధ్యక్ష పదవికి అభ్యర్థి కారం శివ శనివారం రాజీనామా చేశారు. షెడ్యూల్ తెగల సమూహానికి చెందిన ప్రజల అభివృద్ధి,సంక్షేమంలో నెలకొన్న పరిస్థితులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తీరుతో ఎదురైనా అసంతృప్తితో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అన్నపురెడ్డిపల్లి మండలాధ్యక్ష పదవి నుంచి వైదొలుగుతున్నట్లు... కాంగ్రెస్ పార్టీ నాయకులు వనమా గాంధీ,యాదల వెంకన్న లకు



లిఖీతపూర్వకంగా తన రాజీనామా పత్రము అందజేసినట్లు కారం శివ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కారం శివ వెంట కొర్సా వెంకటేశ్వర్లు, కొర్సా నాగరాజు, కారం రమేష్, మడకం సంపత్ కుమార్, పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఎర్రజెండాల కూటమి..

**- ములకలపల్లిలో ఉమ్మడి పోరుకు సిద్ధం**

**ములకలపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త :** రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేయాలని సీపీఎం, సీపీఐ, సీపీఐ ఎంఎల్ (మాస్ లైన్) పార్టీలు నిర్ణయించాయి. మండలంలోని మొత్తం 20 గ్రామ పంచాయతీలలోనూ ఈ మూడు పార్టీల కూటమి కలిసికట్టుగా అభ్యర్థులను నిలపనుంది. ఈ మేరకు మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్లు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పేదల పక్షాన నిలబడి అనేక



ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్ట్ పార్టీలకు ఉందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి గ్రామ పంచాయతీలలో మా శక్తిని నిరూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరి కిషోర్, ముదిగొండ రాంబాబు, పోతుగంటి లక్ష్మణ్, కోర్స రామకృష్ణ, గౌరి నాగేశ్వరావు, రవికుమార్, రావుజా, పి వెంకటేశ్వర్లు, మధు, అమల, నారటి రమేష్, సి హెచ్ వెంకటేశ్వర్లు, సాయి, ఖాసీం తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# చైన్ మెన్ (సర్వే)కు పదవి విరమణ సన్మానం...

**రుద్రంపూర్, నవంబర్ 29 ప్రభాతవార్త:** కొత్తగూడెం ఏరియాలో శనివారంన కొత్తగూడెం ఏరియా సర్వే డిపార్ట్మెంట్ నందు చైన్ మెన్గా విధులు నిర్వహిస్తూ పదవీవిరమణ పొందిన కుంట శంకరయ్య కు కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెం రాజు పుష్పగుచ్ఛం, శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కుంట శంకరయ్య సింగరేణి 32 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేశారని అలాగే వారు సర్వే విభాగములో చేసిన సేవలను గుర్తుచేసుకొని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు తో పాటు, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామ కృష్ణ,



డిజిఎం(పర్సనల్) జీ.వి. మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్.యోహన్, వికే సిఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి. నరసింహ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వర్లు, ఇతర విభాగాధిపతులు, అధికారులు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాలను సందర్శించిన డిఎస్పి అబ్దుల్ రహమాన్

**- ఎన్నికల నియమాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలి**

**- నామినేషన్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**చంద్రుగొండ ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో



చంద్రుగొండ మండలంలో ఎన్నికల సందడి మొదలైంది. మండల పరిధిలోని చంద్రుగొండ, దామరచర్ల, రావికంపాడు, గానుగపాడు, లో



ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను శనివారం కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహిమాన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకున్న భద్రతా చర్యలను, బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అలాగే పోలింగ్ నామినేషన్ కేంద్రంలోకి నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు మరో ఇద్దరికి అనుమతి ఉంటుందన్నారు. నామినేషన్ కేంద్రానికి వంద మీటర్ల లోపు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. డీఎస్పీ వెంట జిల్లా ఎన్నికల సహాయ అధికారి బయ్యారపు అశోక్, జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీ లక్ష్మీ మ్మ, ఎస్సై శివరామకృష్ణ, సిబ్బంది

# రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు: సీఐ నాగరాజు

**భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :** సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని భద్రాచలం సీఐ నాగరాజు హెచ్చరించారు. శుక్రవారం ఆయమాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలపై శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలాసోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తామనిచెప్పారు. ఇతరుల మనో భావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసేవ్యక్తులపై చట్టపకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకువిఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన



చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు. ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం షేర్ చేయడం నేరంగా పరిగణించ బడుతుందన్నారు. ఏ గ్రూప్ లోనైనా అలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడిన్ కూడా బాధ్యుడిగా పరిగణిస్తామని తెలిపారు. నిబంధనలను అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# ఆఖరి రోజు భారీగా వచ్చిన నామినేషన్లు

**- సర్పంచ్ అభ్యర్థులు గ్రామాల్లో ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికల్లో భాగంగా శనివారం ఆఖరి



రోజు కావడంతో మండలంలోని 18 గ్రామపంచాయతీలలో ప్రధాన పార్టీలు బలపరిచే అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు భారీగా నామినేషన్లు దాఖలు చేశారు. సమయం సాయంత్రం 5 గంటల వరకు ఉండడంతో నాలుగు గంటలకే అభ్యర్థులు నామినేషన్ కేంద్రాలకు రావడంతో వారి నామినేషన్లు స్వీకరణకు అధికారులు అనుమతించారు అనుమతించారు దీంతో రాత్రి సమయం వరకు నామినేషన్లు స్వీకరించారు. బూర్గంపహాడ్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా శనగ కిషోర్ నామినేషన్ వేశారు. యువ నాయకుడు భజన ప్రసాద్ బలపరిచారు. కోయగూడెంలో కూటమి సర్పంచ్ అభ్యర్థి కుంజ కొండమ్మ , వార్డు సభ్యులు సున్నం కృష్ణవేణి ,జామ శ్రీను, ఎస్ వెంకటలక్ష్మి మ్మ, కుంజా భాస్కర్, బోడెపుడి రాజశేఖర్, తదితరులు నామినేషన్ వేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గల్లా నాగభూషయ్య, రాజేంద్రప్రసాద్ ,కొండలరావు తదితరులు పాల్గొన్నారు. రాత్రి సమయం కావడంతో నామినేషన్లు మొత్తంగా ఎన్ని వచ్చాయి అనేది తేలాల్సి ఉంది.

# ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

**- డి.ఎస్.పి అబ్దుల్ రెహ్మాన్**

**చంద్రుగొండ ప్రభాతవార్త :** డిసెంబర్ 14న జరగబోయే స్థానిక సంస్థల



ఎన్నికల ప్రశాంతమైన వాతావరణంలో జరిగే అందుకు మండలంలోని వివిధ గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించినారుశనివారం రావికంపాడు గ్రామంలో త్వరలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ , జూలూరుపాడు సిఐ శ్రీలక్ష్మి మ్మ చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ పాల్గొని గ్రామ ప్రజలకు ఎన్నికల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ గారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగవంటివి కావున ప్రతి ఓటరు తమ ఓటును , ప్రలోభాలు లేకుండా స్వేచ్ఛగా వినియోగించాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎవరైనా డబ్బులు పంచడం, మద్యం పంపిణీ చేయడం, ఓటర్లను బెదిరించడం, అభ్యర్థుల మధ్య తగాదాలు లేదా గుంపు గొడవలు జరుగుతున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే, ఎన్నికలలో అక్రమ కార్యకలాపాలలో పాల్గొంటే.. వ్యక్తిగతంగా ఫిర్యాదులు.. కేసులు నమోదు.. ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ పథకాలపైన ప్రభావంకనిపించే అవకాశాలు ఉన్నందున శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు హెచ్చరించారు. ఎవరైనా నేరపూరిత చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు, అభ్యర్థుల అనుచరులు ఒకరితో ఒకరు పరస్పరం గౌరవం పాటిస్తూ ఎన్నికల ప్రక్రియలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధి ఎన్నికల తర్వాత కూడా కొనసాగడానికి శాంతి వాతావరణం కీలకమని గుర్తు చేశారు. ఈ



కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, అధిక సంఖ్యలో పాల్గొని ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా పోలీసులకు తమ పూర్తి సహకారం అందిస్తామని ఆయన తెలిపారు.

## ధాన్యం కొనుగోలు సేకరణపై అదనపు కలెక్టర్ సమీక్ష...

**కొత్తగూడెం, నవంబర్ 29 ప్రభాతవార్త:**



జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ఏజెన్సీల విభాగాల అధిపతులతో ధాన్యం కొనుగోలు సేకరణకు సంబంధించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి వస్తున్న కారణంగా ధాన్యం కొనుగోలు సెంటర్ల వద్ద అధిక మొత్తంలో ధాన్యం వచ్చే అవకాశాలు ఉన్నందును ధాన్యం కొనుగోలు వెంటనే చేపట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండ తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్లు పౌరసరఫరాల శాఖకు సంబంధించి మరియు డిఆర్ డి ఏ , డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ జిసిసి డీసీఎంఎస్ శాఖల ప్రతినిధులు వారి శాఖలకు సంబంధించి కార్యాచరణ నివేదించారు. అదనపు కలెక్టర్ ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండ కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ధాన్యం కొనుగోలు సక్రమంగా చేపట్టాలని సూచనలు జారీ చేశారు.




## ఢిల్లీ మెడలు వంచిన నేత కేసీఆర్

**- రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన నేత కల్వకుంట్ల...**

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త:**



దీక్షతో ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత నేత కేసీఆర్ అని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్లపాటు రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన నేత కేసీఆర్ అని కొనియాడారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిందని, ఏ ఒక్క హామీలను అమలు చేయకుండా ప్రజలను నట్టేట ముంచిందని మండిపడ్డారు. తులం బంగారం, మహిళలకు రూ.2500, 4 వేలకు పెన్షన్ పెంచలేదని, రూ.15వేలు ఇస్తామన్న రైతు బంధును పూర్తిగా ఎగ్గొట్టారని విమర్శించారు. 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీని స్థానిక ఎన్నికల్లో భూస్థాపితం చేయాలని స్పష్టం చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పార్టీ ఆవిర్భావం నాటి నుంచి ఎన్నో కష్టాలకు ఓర్చీ ఉద్యమంలో భాగస్వాములు అయ్యామని తెలిపారు. కేసిఆర్ వెంట సింగరేణి కార్మికులు నడిచారు అన్నారు. నాడు పిడికెడు మందితో పోరాటం చేస్తే హేళన చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 4 కోట్ల మంది ప్రజలను ప్రభావితం చేసిన కెసిఆర్ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగస్వామ్యం ఉన్నందుకు సంతోషంగా ఉందన్నారు. కేసీఆర్ లేనిదే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదన్నారు.. అబద్ధపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని పంచాయతీ ఎలక్షన్ లలో కోలుకోలేని దెబ్బ కొట్టాలని పిలుపునిచ్చారు.

## కార్పొరేట్ల కోసమే లేబర్ కోడ్‌లు

**- నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి**

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త:**




కార్మికుల హక్కులను కాలరాస్తూ శ్రామిక రంగాన్ని దేశ, విదేశీ పెట్టుబడిదారులకు బలవంతంగా అప్పగించేందుకు దోపిడీ శక్తులకు ఎదురులేకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శనివారం పార్టీ శ్రేణులతో కలిసి సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదురుగా ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ... కార్మికులు అనేక త్యాగాలతో సాధించిన కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దుచేసి కార్పొరేట్ పెద్దల లాభాలకు అనుగుణంగా చట్టాల్లో మార్పులు చేసిందని, కార్పొరేట్ వ్యక్తులకు ఊడిగం చేసేలా, కార్పొరేట్ శక్తుల కోసమే కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తుందని విమర్శించారు. బ్రిటిష్ పాలనలో అంబేద్కర్ 14 గంటల పని దినాన్ని ఎనిమిది గంటలకు కుదించారని అటువంటి చట్టాలను మార్చి కార్మికుల మీద ఎక్కువ పని గంటల ఒత్తిడి తీసుకొస్తుందని,కార్మికవర్గం పోరాడి సాధించిన లేబర్ చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్ లను అమలు చేయడం సరైందికాదన్నారు. కార్మిక వర్గంపై మోదీ వివక్ష వీడాలని కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఇటీవల తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు వీరునాయక్, అసెంబ్లీ అధ్యక్షులు నాగుల రవికుమార్, గజ్జల శంకర్, భూక్యా శంకర్, మూడు భద్రి తదితరులు పాల్గొన్నారు.

## నూతన లేబర్ కోడ్స్ అమలుతో ఫ్లోర్ వేజ్..

**- దేశవ్యాప్తంగా కార్మికులకు ఆర్థిక ప్రయోజనం**

**- నూతన లేబర్ కోడ్స్ కార్మికులకు ఎటువంటి నష్టమూ లేదు**

**కొత్తగూడెం, నవంబర్ 29 ప్రభాతవార్త:**




సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో కొత్తగూడెం బంగ్లాస్ ఏరియాలో గేట్ మీటింగ్ నిర్వహించబడింది. ఈ సమావేశానికి పిట్ కార్యదర్శి విజయ్ అధ్యక్షత వహించగా జేబీసీసీఐ సభ్యులు, ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి.మాధవ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి మాధవ నాయక్ మాట్లాడుతూ... బిఎంఎస్ యూనియన్ కోల్ ఇండియా మరియు సింగరేణిలలో 23 జూలై నుండి 17 సెప్టెంబర్ వరకు నిర్వహించిన దేశవ్యాప్త ఆందోళనల ఫలితంగా, కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు, ఖాళీ క్వార్టర్ల కేటాయింపు, కుటుంబాలకు మెడికల్ సౌకర్యాలు, పిల్లల ఉన్నత విద్యావకాశాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి కీలక ప్రయోజనాలు అందించబడినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఈ ప్రయోజనాలు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా అందేలా బిఎంఎస్ కృషి చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న నూతన నాలుగు లేబర్ కోడ్స్ దేశంలోని కార్మికులకు గొప్ప ప్రయోజనాలు చేకూరుస్తాయని, ముఖ్యంగా దేశవ్యాప్తంగా ఒకే రకమైన కనీస వేతనం (యూనిఫామ్ ఫ్లోర్ వేజ్) అమల్లోకి రావడం ద్వారా కాంట్రాక్ట్ కార్మికులకు మరింత ఆర్థిక రక్షణ కలుగుతుందని వివరించారు. ఈ కోడ్స్ వలన ఎన్నో లాభాలు ఉన్నప్పటికీ, కమ్యూనిస్టు మరియు కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘాలు రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే కోడ్స్‌ను వ్యతిరేకిస్తున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. గతంలో కూడా రాజకీయ కారణాలతో బొగ్గు గనుల వేలంపాటను వ్యతిరేకించడం ద్వారా సింగరేణికి భారీ నష్టం జరిగిందని, ఇప్పుడు అదే సంఘాలు మళ్లీ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని పేర్కొన్నారు. సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ నూతన కమిటీని సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్, జీఎం పర్సనల్ వెల్ఫేర్, జి ఎం, ఈఈ సెల్, జి ఎం సివిల్, డీజీఎం పర్సనల్ ఐ ఆర్, తదితర యాజమాన్య అధికారులకు పరిచయం చేశారు. ఈ సందర్భంలో సంఘం రిజిస్ట్రేషన్ కాపీ మరియు బైలాస్ కాపీలను యాజమాన్యానికి అధికారికంగా అందజేశారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు చెవ్వ మహేశ్ కుమార్, ఉపాధ్యక్షులు దొడ్డి నిర్మల, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, నాయకులు రాకేష్, రఘు, రాంబాబు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం...

**రుద్రంపూర్, నవంబర్ 29 ప్రభాతవార్త:**



ఏరియా లోని వీకేసీఎంలో ఈ.పి ఆపరేటర్ వసంత్ కుమార్, క్రషర్ ఆపరేటర్ టీ. రమేష్ బాబు పదవి విరమణ పొందారు. ఈ కార్యక్రమములో పీవో నర్సింహ రావు, మేనేజర్ మురళి, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొని వారిని ఘనంగా సన్మానించడం జరిగినది. 41 సావంత్సరాలు సింగరేణిలో పని చేసి ఐఎన్టీయూసీ యూనియన్ లో పనిచేసి శ్రమ శిక్షణ తో పని చేసి మంచి పేరు తెచ్చుకున్న ఇద్దరిని కొనియాడుతూ ఉత్పత్తి ఉత్పాదకత పెంచడం చేస్తూ సింగరేణి లో పనిచేశారని, వారిని దేవుడు చల్లగా ఉండాలని కోరుతూ ఇక నుండి కూడా కుటుంబం తో సుఖంగా ఉండాలని వారు ఇకముందు కూడా యూనియన్ లో మాతో పాటు కలిసి పని చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ గోపు కుమార స్వామి, విప్లవకుమార్, భీముడు, భారత్, కాసర్ల సమ్మయ్య, కనకం కుమార్, రామారావు, తోకల రామస్వామి,నాగమోహన్, లక్ష్మణ్ రాజు, దుర్గా సింగ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## అభ్యర్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు మాక్ పరీక్షలు

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**

**కొత్తగూడెం లీగల్, నవంబర్ 29 ప్రభాతవార్త:**




అభ్యర్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు మాక్ పరీక్షలు ఎంతో అవసరం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. శనివారం ఉదయం నిర్వహించిన ఏపీపీ మోడల్ స్క్రీనింగ్ టెస్ట్ ప్రశ్నాపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ప్రథమ న్యాయమూర్తి వసంత్ మాట్లాడుతూ... అభ్యర్థుల్లో ఆత్మస్థైర్యం, నైపుణ్యం పెంపొందించడానికి మాక్ పరీక్షలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. పరీక్షలకు హాజరయ్యే ముందు సమయాన్ని సక్రమంగా వినియోగించడం, ప్రశ్నాపత్రం నమూనా అవగాహన, పరీక్ష రాయడంలో జరిగే తప్పులు, వాటిని సరిదిద్దుకోవడానికి అవసరమైన మార్గాలు వంటి విషయాల్లో ఈ పరీక్షలు స్పష్టమైన దారి చూపుతాయని పేర్కొన్నారు. ఇలాంటి మాక్ టెస్టులు, అవేర్నెస్ క్లాసులు అభ్యర్థుల భవిష్యత్తుపై, ముఖ్యంగా న్యాయవాద వృత్తిపై నమ్మకాన్ని పెంపొందించడంలో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బార్ అసోసియేషన్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జె. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధారావు, కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్, ఉప్పు అరుణ్ ప్రసాద్, కే. చిన్నకృష్ణ, అడపాల పార్వతి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. మాక్ టెస్ట్‌లో విజేతలైన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన అభ్యర్థులకు న్యాయమూర్తుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు ముందుకూ మరింత విస్తృతంగా నిర్వహించి, జూనియర్ న్యాయవాదులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ తెలిపారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలు

**- అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా**

**ప్రతి ఒక్కరూ సహకరించాలి: సీఐ మురళి**



**ముదిగొండ ప్రభాతవార్త:** మండల పరిధిలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను గ్రామాల్లో శాంతియుతంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి ప్రజలకు, రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా, రాజకీయ పార్టీలు, ప్రజలు ఒకరికొకరు సహకరించుకుంటూ, ఇతరులకు ఆటంకం కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికల్లో వ్యక్తిగత దూషణలు, రాజకీయ పార్టీలను కించపరుస్తూ పోస్టులు పెట్టడం, లేదా ఉద్దేశపూర్వకంగా వ్యక్తిగత కక్షలు తీర్చుకునే విధంగా వ్యవహరించడం వంటివి చేయొద్దని సీఐ మురళి హెచ్చరించారు. అలాంటి పోస్టులు, చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. గ్రామాల్లో ఎలాంటి చిన్నపాటి సంఘటన జరిగినా, వెంటనే ఆలస్యం చేయకుండా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని లేదా అత్యవసర సహాయం కోసం డయల్ 100 కు కాల్ చేయాలని ఆయన ప్రజలకు సూచించారు. ఎన్నికల ప్రశాంతతకు భంగం కలగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా శనివారం నుంచే బైండోవర్ కేసులను నమోదు చేస్తున్నట్లు సీఐ మురళి తెలిపారు. గ్రామాల్లో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని, అందుకు ప్రజల సహకారం ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

## ముదిగొండ మండలంలో బీఆర్ఎస్ - సిపిఎం పొత్తులు ఖరారు

**- గ్రామపంచాయతీ ఎన్నికలలో పరస్పర మద్దతు**

**ప్రకటించిన నేతలు**



**ముదిగొండ, ప్రభాతవార్త నవంబర్ 29:** డిసెంబర్ 14న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ముదిగొండ మండలంలో బీఆర్ఎస్–సిపిఎం పార్టీల మధ్య పొత్తులు ఖరారయ్యాయి. ముదిగొండ సిపిఎం కార్యాలయంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో ఇరు పార్టీల నాయకులు ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. బి పురుషోత్తం, సామినేని హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, నియోజకవర్గ ఇన్చార్జి లింగాల కమల్ రాజు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, డివిజన్ కార్యదర్శి ముదుపల్లి గోపాలరావు, జేఏసీ నాయకుడు బిచ్చల తిరుమలరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ"బీఆర్ఎస్ పేరును కాంగ్రెస్ మద్దతుగా చూపేందుకు ఎవరైనా సోషల్ మీడియాలో కానీ, పత్రికల్లో కానీ, అభ్యర్థుల డోర్ పోస్టలలో కానీ ఉపయోగిస్తే చర్యలు తప్పవు. మా పార్టీ పేరును కాంగ్రెస్ అభ్యర్థులు ఉపయోగించరాదు," అని హెచ్చరించారు. చిరుమర్రి గ్రామ పంచాయతీ సహా ముదిగొండ మండలంలోని పలు చోట్ల సిపిఎం పార్టీ అభ్యర్థులకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని నాయకులు ప్రకటించారు. అదే విధంగా బీఆర్ఎస్ పోటీ చేసే గ్రామాల్లో సిపిఎం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని బండి రమేష్ హామీ ఇచ్చారు. సమావేశంలో సిపిఎం నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్, మంకెన దామోదర్, కోలేటి ఉపేందర్, వేల్పుల భద్రయ్య, రాయల శ్రీనివాసరావు, ముందరపు వెంకన్న, బి.రాజు సతీష్, అలాగే బీఆర్ఎస్ నుంచి బంక మల్లయ్య, మండల కార్యదర్శి గడ్డం వెంకట్, పచ్చ సీతారామయ్య, కోటి అనంతరాములు, తోట ధర్మారావు, చెరుకుపల్లి బిక్షం, మేడ ఎల్లారావు, సామినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని మండలంలో రెండు పంచాయితీలు ఏకగ్రీవం...

**- కాంగ్రెస్, సిపిఐ ఖాతాలో చెరో ఒకటి..**





**చింతకాని ప్రభాతవార్త నవంబర్ 29:** గ్రామ పంచాయతీ ఎన్నికలలో మండల పరిధిలోని రేపల్లెవాడ ,రాఘవపురం గ్రామాలు సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు రేపల్లెవాడ గ్రామానికి చెందిన ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్ గౌడ్ తనయుడు మదుపల్లి రాం ప్రసాద్ భార్య మదుపల్లి అంబిక ను సర్పంచ్ గా గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అదేవిధంగా రాఘవపురం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సర్పంచ్ గా కాంపల్లి కోటమ్మ ను ఏకగ్రీవం ఎన్నికయ్యారు అదే విధంగా రాఘవపురం గ్రామానికి చెందిన ఒకటో వార్డు సింగారపు నాగమ్మ, మూడో వార్డు మేడ రాజేశ్వరి, నాలుగో వార్డ్ కంపెల్లి రమేష్, ఐదో వార్డ్ అబ్బూరి మహేష్, ఆరో వార్డు వడ్లమూని రాంబాబు, ఏడో వార్డు వడ్డే నిరోషా రెండో వార్డుకు ఎవరు నామినేషన్ దాఖలు చేయాలేదు 8వ వార్డు కూడా ఏకగ్రీవంకు చర్చలు జరుగుతున్నట్లు సమాచారం...

## ముదిగొండలో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

**- గంధసిరిలో 25 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక**



**ముదిగొండ ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల వేళ ముదిగొండ మండలంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ ఇస్తూ గంధసిరి గ్రామానికి చెందిన 25 కుటుంబాలు అధికార కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరికయ్యాయి. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి సమక్షంలో జరిగిన ఈ చేరికలు గ్రామంలో రాజకీయ చర్చలకు కారణమయ్యాయి. చేరిక కార్యక్రమంలో మాట్లాడిన వాచేపల్లి లక్ష్మారెడ్డి "ప్రజలే ప్రభుత్వానికి తగిన తీర్పునిస్తున్నారు. అభివృద్ధి కోసం, గ్రామాల పురోగతికి బీఆర్ఎస్‌నే ప్రజలు మళ్ళీ ఆశ్రయిస్తున్నారు. గంధసిరి గ్రామ ప్రజల విశ్వాసానికి బీఆర్ఎస్ నాయకత్వం కృతజ్ఞతలు తెలియజేస్తుంది," అని అన్నారు. చేరిన కుటుంబాల సభ్యులు మాట్లాడుతూ మమ్మలను మా పార్టీ వారే అణిచివేస్తున్నారు. అధికారం లేనప్పుడు కూడా మేము కాంగ్రెస్ లోనే ఉన్నాను కానీ ఇక్కడ ఉన్న నాయకులు మా సమస్యలను పట్టించుకోకపోవడం వలన ఈరోజు పార్టీని విడాల్సి వచ్చింది. గ్రామస్థుల సమస్యలను పట్టించుకునే నాయకత్వం కోసం బీఆర్ఎస్‌లో చేరికయ్యాం, అని అన్నారు.




## స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

**- మండల ప్రజలకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**

**- సిపిఐలో చేరిన ముష్టికుంట్ల ఐదవ వార్డు అభ్యర్థి షేక్ మీరా సాహెబ్**

బోనకల్, ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు బోనకల్ మండల ఓటర్ మహాశయులకు పిలుపునిచ్చారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో ఐదవ వార్డు అభ్యర్థి షేక్ మీరా సాహెబ్సిపిఐ లో చేరిన సందర్భంగా ఆయనకు సిపిఐ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, బడుగులు, బలహీన వర్గాల కోసం పోరాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. పేదల కొరకు అనునిత్యం పాటుపడుతున్ననందున సిపిఐ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. కమ్యూనిస్టులు స్థానిక సంస్థల సభ్యులుగా ఎన్నికైతే అవినీతిని అడ్డుకుంటారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు పేదల సంక్షేమం పక్కన పెట్టి పార్టీ కార్యకర్తలకే పథకాలు అందించాయని విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజాప్రతినిధులు గెలిస్తేనే ప్రజలకు నిజమైన న్యాయం, సంక్షేమం సాధ్యమవుతుందని అన్నారు. ముష్టికుంట్ల గ్రామానికి చెందిన షేక్ మీరా సాహెబ్ ను ఐదో వార్డులో సభ్యుడిగా గెలిపించాలని ముష్టికుంట్ల గ్రామ ఓటర్లను ఆయన కోరారు. ముష్టికుంట్ల సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థికి, వార్డు సభ్యులను గ్రామ శాఖ బలపరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు , కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, ఏఐకేఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, సీనియర్ నాయకులు బోయినపల్లి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలకోట సర్పంచ్ పదవికి పైడిపల్లి అనిత ఏకగ్రీవం..

బోనకల్, ప్రభాతవార్త :



మండలంలోని కలకోట గ్రామపంచాయతీ సర్పంచి పదవికి పైడిపల్లి అనిత.తోపాటు. 10 వార్డు లు ఏకిగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కలకోట గ్రామ చరిత్రలో ఏకగ్రీవం కావడం ఇదే తొలిసారి. ఈ ఏకిగ్రీవానికి సహకరించిన అన్ని రాజకీయ పార్టీల సభ్యులకు కలకోట గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

# సమిష్టి కృషితో సర్పంచి స్థానాలను కైవసం చేసుకుందాం

- ప్రతీస్థానం నుంచి నామినేషన్లు దాఖలు చేయండి
- ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టండి
- నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, నవంబర్ 29 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలో రెండో, మూడోదఫా జరగనున్న సర్పంచ్, వార్డుసభ్యుల ఎన్నికలలో సమిష్టి కృషితో సర్పంచి స్థానాలను కైవసం చేసుకోవడానికి సిపిఐ శ్రేణులు సమాయత్తం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం ఖిశేషగిరిభవన్ఖిలో చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, కొత్తగూడెం టౌన్ల ముఖ్య కార్యకర్తలతో జరిగిన సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశా, నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... సిట్టింగ్ స్థానాలను పదిలం చేసుకోవడంతో పాటు మరిన్ని స్థానాలు గెలుసుకునేందుకు కృషి చేయాలని, పార్టీ బలోపేతానికి, విజయానికి ప్రతీ కార్యకర్త ప్రజాక్షేత్రానికి పరిమితంకావాలన్నారు. ప్రతీ స్థానం నుంచి పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాలి అని ఆదేశించారు. నామినేషన్ దాఖలు చేసిన వెంటనే ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గంలో మనం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, అందించిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఇతర పార్టీలతో సర్దుబాట్లు, పొత్తులపై చర్చలు తుదిదశకు



చేరుకున్నాయని, బలమున్న ప్రతీచోటా పోటీచేసేందుకు సిద్ధం కావాలని కూనంనేని తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, భూక్యా దస్రు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ భాదితుడికి అండగా సైబర్ సెక్యూరిటీ అధికారులు

- బ్యాంక్ అఫ్ బరోడా మేనేజర్‌ను సత్కరించిన డిఎస్పీ అశోక్

**కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 29 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పి బి.అశోక్, సిఐ సముద్రాల జితేందర్ సైబర్ క్రైమ్ బాధితుని గుర్తించి అతని ఐదు లక్షల రూపాయల నగదును కాపాడిన బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ మేనేజర్ ఐ.నరేందర్ కి కృతజ్ఞతలు తెలుపుతూ సత్కరించారు. శుక్రవారం నాడు కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి నకిలీ ఇన్వెస్ట్మెంట్ యాప్లో పెట్టుబడులు పెట్టడాన్ని గుర్తించిన బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్తగూడెం బ్రాంచ్ సిబ్బంది, మేనేజర్ ఐ.నరేందర్ కొత్తగూడెం సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులకు సమాచారం ఇవ్వడంతో, తక్షణమే స్పందించిన సైబర్ బ్యూరో సిబ్బంది బాధితుని చేరుకుని, కౌన్సిలింగ్ నిర్వహించి, అతడు సైబర్ క్రైమ్ లో పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్న ఐదు లక్షల రూపాయలను కాపాడడం జరిగింది. బాధితునికి పది రోజుల క్రితం టెలిగ్రామ్ యాప్ లో ఇన్వెస్ట్మెంట్ కి సంబంధించి సైబర్ నేరగాళ్లు ఒక మెసేజ్ రూపంలో ఇన్వెస్ట్మెంట్ యాప్ లింకును పంపి, యాప్ లో పెట్టుబడి పెడితే తమ డబ్బు రెండు మూడు రెట్లు అవుతాయని చెప్పారు. బాధితుడు అది సైబర్ నేరస్తుల పన్నాగమని గ్రహించక, ఇవ్వబడిన లింకు ద్వారా యాప్ ను ఇన్స్టాల్ చేసుకుని, మొదట రెండు విడుతలుగా 10 వేల రూపాయలు, 20వేలు పెట్టుబడులు పెట్టడం జరిగింది. సైబర్ నేరగాళ్లు బాధితున్ని నమ్మించడం కోసం మొదటగా చెప్పినట్లుగా అతనికి రెండు విడతల్లో భాదితుని డబ్బును రెట్టింపు చేసి 20 వేల ఒకసారి, నలభై 40 వేల రూపాయలు ఒకసారి యాప్ అకౌంట్లో డిపాజిట్ చేసినారు.ఆ డబ్బును అతడు విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పించారు. సైబర్ నేరగాళ్లను ను పూర్తిగా నమ్మిన బాధితుడు ఆ తరువాత 3 లక్షల 85 వేల రూపాయలను ఆ యాప్ లో పెట్టుబడి పెట్టడం జరిగింది.పెట్టుబడి పెట్టిన బాధితులు డబ్బులకు ఏడు లక్షల రూపాయలు వచ్చినట్లుగా,వాటిని విత్ డ్రా చేసుకోవడానికి మరో ఐదు లక్షల రూపాయలు డిపాజిట్ చేసి మొత్తం 16 లక్షలు విత్ డ్రా చేసుకోవచ్చని నమ్మించారు.ఆ ఇన్వెస్ట్మెంట్ యాప్ లో సైబర్ నేరగాళ్లకు సంబంధించిన మరికొంతమంది వ్యక్తులు తమకు అట్టి ఆప్ లో ఇన్వెస్ట్మెంట్ చేయడం ద్వారా అత్యధిక లాభాలు వస్తున్నట్లు కొన్ని ఫేక్ బ్యాంక్ ట్రాన్సాక్షన్లను మెసేజ్ ల ద్వారా పోస్ట్ చేపిస్తూ బాధితుడిని నమ్మించారు.దీంతో బాధితుడు 16 లక్షలు రూపాయలు డబ్బులు వస్తాయనే అత్యాశతో, ఇంట్లో బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా, కొత్తగూడెం బ్రాంచ్లో తాకట్టు పెట్టి 5 లక్షల రూపాయలు సైబర్ నేరస్తులకు చెందిన రాజస్థాన్ బ్యాంక్ అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేయడానికి అదే బ్యాంక్ అధికారులను సంప్రదించగా,అంత పెద్ద మొత్తంలో డబ్బులు వేరే రాష్ట్రానికి చెందిన అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేస్తుండడంతో అనుమానం వచ్చిన బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది,మేనేజర్ నరేందర్ కొత్తగూడెం జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులకు సమాచారం అందించగా,బ్యాంకుకు చేరుకున్న సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బంది బాధితున్ని విచారించి జరుగుతున్న మోసాన్ని వివరించి 5 లక్షల రూపాయల నగదు ట్రాన్స్ఫర్ ను అడ్డుకోవడం జరిగింది. అంతకుముందే బాధితుడు సైబర్ నేరగాళ్లకు పంపిన 3,85,000 గురించి సైబర్ క్రైమ్ నమోదు చేసి పోయిన నగదును రిఫండ్ చేసే కార్యాచరణను సైబర్ సెక్యూరిటీ అధికారులు చేపట్టారు.



సమయస్ఫూర్తితో వ్యవహరించి,తక్షణమే స్పందించిన బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్తగూడెం బ్రాంచ్ సిబ్బందిని,బ్రాంచ్ మేనేజర్ నరేందర్ ను కొత్తగూడెం జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పి బి.అశోక్,సిఐ ఎస్ జితేందర్ లు ప్రత్యక్షంగా అభినందించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు టెలిగ్రామ్, వాట్సప్లో, ఇంటర్నెట్ సోషల్ మీడియా యాప్, బిజినెస్ ఇన్వెస్ట్మెంట్, స్టాక్ మార్కెట్, షేర్ మార్కెట్ కి సంబంధించిన మోసపూరిత ప్రకటనలను పంపిస్తూ సైబర్ బాధితులను రెట్టింపు లాభాన్ని పొందవచ్చని అత్యాశను కల్పిస్తూ నమ్మిస్తున్నారని,ఆ విధమైన మోసాలకు బలి కావద్దని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ అశోక్ తెలిపారు.సైబర్ నేరాలలో ఎక్కువగా ఉద్యోగులు,వ్యాపారస్తులు లక్షలు, కోట్లలో పెట్టుబడులు పెట్టి మోసపోతున్నారని, సైబర్ నేరాలలో బాధితులు పోగొట్టుకుంటున్న నగదు 90 శాతం ఇలాంటి మోసాలలోనే కోల్పోతున్నారని కాబట్టి బిజినెస్ ఇన్వెస్ట్మెంట్ యాప్ లలో పెట్టుబడులు పెట్టేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని,బిజినెస్ నిపుణులను ప్రత్యక్షంగా కలుసుకొని సలహాలు తీసుకొని, ఇన్వెస్ట్మెంట్ చేసే కంపెనీల గురించి విచారణ చేపట్టిన తర్వాత ముందుకు వెళ్లడం ద్వారా ఇలాంటి నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.

## నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న పొనిశెట్టి

**పాల్వంచ టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త:** జిల్లాలోని అంజనాపురం సర్పంచ్ పదవికి భూక్యా సీతారాం నాయక్ నామినేషన్ దాఖలు చేసారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బుర్గంపాడు మండలం అంజనాపురం గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు భూక్యా సీతారాం నాయక్ సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమార్తె, బంజార మాజీ సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ ,బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొని తమ మద్దతు తెలిపారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## క్రీడా స్ఫూర్తిని చాటిన దివ్యాంగులు...

- ఉల్లాసంగా జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు

**కొత్తగూడెం, నవంబర్ 29 ప్రభాతవార్త:**




అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు ప్రగతి మైదానం కొత్తగూడెం నందు జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా జెండా ఊపి, బెలూన్లు ఎగురవేసి ప్రారంభించారు. దివ్యాంగులు అందరితో సమానంగా అన్ని క్రీడలలో రాణించాలని, జిల్లా నుండి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆటల పోటీల్లో రాణించాలని, అందుకు అనుగుణంగా ప్రభుత్వము జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక శిక్షణ ఇస్తారని, దివ్యాంగులు ప్రతిరోజూ ఆటలు ఆడడం ద్వారా వారిలో మానసికొల్లాసంతో పాటు శారీరక సామర్థం, ఆత్మ స్థైర్యం పెరుగుతుందని, దివ్యాంగులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారని కొనియాడారు. షాట్ పుట్ లో సందీప్, అనిత, అఖిల్, సాయి కౌశిక్, రవి, జావెలిన్ త్రో లో రవి, సావిత్రి, అఖిల్, మోక్షిత్, రన్నింగ్ లో సందీప్, అనిత, అఖిల్, నాగరాజు, హేమంత్ చౌదరి, క్యారమ్ బోర్డు లో శైలు, సందీప్, ప్రవీణ్, రాజు ప్రథమ స్థానంలో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మశ్రీ, పి.ఈ.టి.లు నరేష్, మంగీలాల్, మదన్, బావ్ సింగ్, జిల్లా దివ్యాంగుల సంఘాల నాయకులు సతీష్, నయీం, ప్రవీణ్, రాజేందర్, ముజాహిద్దీన్, దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలల నిర్వాహకులు ప్రసాద్, అరుణ, నాగలక్ష్మి, గౌతమి, సుబ్బ లక్ష్మీ ్ర, కార్యాలయ సిబ్బంది వర ప్రసాద్, నాగేశ్వర రావు, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయికి ఎంపికైన త్రివేణి విద్యార్థులు

**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:**

స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఆర్. జతిన్ శివాజి, 9వ తరగతి చదువుతున్న ఐరారెహ్మాతున్నీసా, 10వ తరగతి చదువుత్ను ఎస్.కె ఆస్మా కొత్తగూడెం జేబీఎస్ స్కూల్ వేదికగా నిర్వహించిన చకమ్మికి సంబరాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కరీంనగర్లో జరగబోవు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం అబినందనీయమని త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్ విద్యార్థులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి. సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ మరియు వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.



# ముగిసిన నామినేషన్ల పర్వం

**చివరి రోజు అభ్యర్థుల సందడి**
**భారీగా నామినేషన్ దాఖలు చేసిన స్వతంత్ర అభ్యర్థులు**
**విత్ డ్రాల కోసం అభ్యర్థులను బుజ్జగించే పనిలో పార్టీలు**
**నేడు నామినేషన్ల పరిశీలన**

ఖమ్మం నవంబర్ 29, ప్రభాత వార్త:
తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా శాంతియుత వాతావరణంలో ముగిసింది. ముఖ్యంగా చివరి రోజు నామినేషన్ కేంద్రాల్లో అభ్యర్థుల రద్దీ పెరిగి సందడి వాతావరణం నెలకొంది. అధికార పార్టీ,ప్రతిపక్షాలు, స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను చివరి రోజు శనివారం నామినేషన్లు పెద్ద ఎత్తున దాఖలు చేశారు. ఈసారి గణనీయంగా నామినేషన్ల సంఖ్య పెరిగింది. తొలి విడతలో ఏడు మండలాలకు సంబంధించిన గ్రామాలలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు శనివారం రాత్రి వరకు కేంద్రం వద్ద వేచి ఉన్నారు. అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరణ పత్రల పరిశీలన జాప్యం కావడంతో రాత్రి వరకు నామినేషన్ల తంతు



కొనసాగింది. ఎన్నికల రోజు పోలింగ్ బూత్ లో ఉన్న ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం ఇచ్చినట్లు, అభ్యర్థులు తమ నామినేషన్లు సమర్పించేందుకు కేంద్రం లోపల వేచి ఉన్న అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్లనే రాత్రి వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగడం తీవ్ర విమర్శలకు తావిచ్చింది. ప్రతి గ్రామంలో పదిమంది అభ్యర్థుల నామినేషన్లను లెక్కించలేని అధికారులు పోలింగ్ బూతు రోజు ఎలా వ్యవహరిస్తారో ఎంత రాత్రి అవుతుందో అనే ఆందోళన ఓటర్లలో నెలకొనడం విశేషం. గ్రామాల్లో రాజకీయ చర్చలు వేడెక్కుతుండగా, ఓటర్లలో కూడ ఎన్నికల వేడి కనిపించింది. నామినేషన్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. నామినేషన్ల స్వీకరణ నిర్వహణలో అధికారులు ఎలాంటి అవాంఛనీయ పరిణామాలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. నామినేషన్ దాఖలు నుంచి స్వీకరణ వరకు మొత్తం ప్రక్రియను అధికారులు నిఘాలో పర్యవేక్షించారు.ప్రతి పంచాయతీలో స్వతంత్రుల సంఖ్య గణనీయంగా పెరగడంతో ఈసారి పోరు బహుముఖంగా మారనున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల మధ్య పోటీ, స్థానిక సమీకరణలు ప్రభావం చూపే అవకాశం ఉంది. నామినేషన్లు దాఖలు చేసిన ప్రత్యార్థులను బుజ్జగించొ, భయపెట్టి, బెదిరించొ, తమ నామినేషన్లను ఉపసంహరణ చేయించేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేపడుతున్నట్లు తెలుస్తుంది. నేడు నామినేషన్ల పరిశీలన ప్రక్రియ కొనసాగనుంది.

**ఇప్పుడిక స్క్రూటినీ, తర్వాత తుది జాబితా**
నామినేషన్ల పర్వం ముగియడంతో అధికారులు రేపటి నుంచి స్క్రూటినీ ప్రక్రియ ప్రారంభించనున్నారు. అర్హత గల నామినేషన్ల తుది జాబితా విడుదలతో అధికారిక ప్రకటన విడుదల చేసిన తర్వాత ఎన్నికల వేడి మరింత పుంజుకుంటుంది.




## తెలంగాణ శ్రీ చైతన్యలో జోనల్ వార్షిక క్రీడోత్సవాలు ప్రారంభం

**క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి దోహదం చేస్తాయి**
**ఖమ్మం టూ టౌన్ సి.ఐ. బాలకృష్ణ**

ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 29, ప్రభాత వార్త:



శ్రీ చైతన్య విద్యానంస్థల జోనల్ స్థాయి క్రీడలు స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం లో శ్రీ చైతన్య విద్యానంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఖమ్మం 2టౌన్ సి.ఐ. బాలకృష్ణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమేష్ లు విచ్చేసి జ్యోతి ప్రజ్వాలణ గావించారు. మొత్తం ఈ క్రీడలలో 13 బ్రాంచ్ లు నుండి విద్యార్థులు దాదాపు 1600 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. నిజజీవితంలో ఎదురయ్యే సమస్యలను ఈ క్రీడలు అనేవి పరిష్కరించే మార్గాన్ని సూచిస్తాయి అని వివరించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ మా విద్యార్థులు చదవడం కాకుండా అన్ని రకాలుగా సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారని దానికి నిదర్శనంగా ఈ వార్షిక ఆటల పోటీలు నిర్వహిస్తూ, నేటి యాంత్రిక జీవితంలో విద్యార్థులు చదువులకు అంకితం అవుతున్నారని తెలిపారు. టూ టౌన్ సిఐ బాలకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులలో విజయం పట్ల పట్ల అభిరుచికి, విద్యార్థుల మధ్య ఐక్యతకు ఈ క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం చైతన్ మాదుర్, చీఫ్ అకడమిక్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర రావు, కృష్ణారావు, పాఠశాలల ప్రిన్సిపల్స్ టీ .ఎల్ .యన్ .శర్మ, నాగ ప్రవీణ , ఇతర బ్రాంచీల ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయులు, బ్రహ్మం విద్యార్థులు వారి తల్లీదండ్రులు పాల్గొన్నారు.

# భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ఖమ్మం, నవంబర్ 29, ప్రభాత వార్త:
ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రం ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం భక్త రామదాసు కళాక్షేత్రాన్ని మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. కళాక్షేత్రం మొత్తం కలియతిరుగుతూ చేయవలసిన పనులను పరిశీలించారు. కళా క్షేత్రంలో చేపట్టవలసిన ఆధునీకరణ పనులపై టాప్ ప్రూఫ్ లీకేజీ, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్, పార్కింగ్, కలర్ వాష్, పరిసరాలలో పచ్చదనం కోసం మొక్కల పెంపు, నిర్వాహణ, మరమ్మత్తు పనులపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కళలకు,



కళాకారులకు పుట్టినిల్లయిన ఖమ్మం జిల్లాలో ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆధునీకరించి, మోళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. భక్తరామదాసు కళాక్షేత్రం ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగు పర్చడం, పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటుకు చర్యలు, గోడలకు సంప్రదాయక వాల్ పెయిటింగ్స్, సీటింగ్ అరేంజ్మెంట్స్, టాప్ ప్రూఫ్ వాటర్ లీకేజీ, కళాక్షేత్రం బయట పరిసరాల్లో గ్రీనరికి చర్యలు, పూర్తి స్థాయి మరమ్మత్తు పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, కళాక్షేత్రంలో ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, వెనుక ఉన్న ప్రేక్షకులకు డయాస్ స్పష్టంగా కనిపించేలా రూపొందిచాలని అన్నారు. కళాక్షేత్రం సౌండ్ ప్రూఫ్, లోపల ఆడియో మైక్ వ్యవస్థ పక్కాగా ఉండేలా చూడాలని తెలిపారు. ముందు సీట్లలో కూర్చునే ప్రేక్షకులకు ఇబ్బంది కలగకుండా స్టేజీ ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ అన్నారు.ఇంజనీరింగ్ అధికారులు తయారుచేసిన మోడల్ డిజైన్ మ్యాప్ లు, ఆర్కిటెక్చర్ రూపొందించి నమూనా వీడియోను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమీషనర్ అనిల్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు సైదులు, మునిసిపల్ డిఇ ధరణి కుమార్, ట్లౌన్ ఫ్లానింగ్ అధికారి సంతోష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు క్రాస్ రోడ్-ఎన్టీఆర్ సర్కిల్ వరకు ఫుట్‌పాత్ పనులపై కమిషనర్ సమీక్ష

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త నవంబర్ 29:



ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఇల్లందు క్రాస్ రోడ్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు జరుగుతున్న ఫుట్‌పాత్ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా నిర్మాణాన్ని కొనసాగించాలని ఆదేశించారు. ప్రజలకు సురక్షితంగా, సౌకర్యవంతంగా ఉపయోగపడేలా ఫుట్‌పాత్‌ను రూపుదిద్దేందుకు అవసరమైన సూచనలు ఇచ్చారు. ఫుట్‌పాత్ వెంట గ్రీనరీ ఏర్పాటు, డ్రైనేజ్ సదుపాయాలు, పాదచారులకు అడ్డంకులు లేకుండా మార్గం ఉండేలా మున్సిపాలిటీ పర్యవేక్షణను కొనసాగిస్తుందని కమిషనర్ పేర్కొన్నారు. నగర అభివృద్ధి పనులు వేగవంతంగా మరియు నాణ్యతతో పూర్తి కావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## సర్వజ్ఞ విద్యార్థుల విజయ దుందుభి

ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 29, ప్రభాత వార్త:




సర్వజ్ఞ విద్యార్థులు విజయం దుందుభి మోగించారు. భారత తపాలా శాఖ, తెలంగాణ పోస్టల్ సర్కిల్ ఆధ్వ ర్యంలో ఖిఖమ్మంప్లెక్స్ 2025ఖి ఫిలటెలిక్ (పోస్టల్ స్టాంపుల) ప్రదర్శనలో సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు అత్యద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి బహుమతులు సాధించారు. ఈ ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకర్షించింది. క్విజ్ పోటీలో మొదటి స్థానం చాతుర్య హరిణి, రెండోవ స్థానం జాస్మితశ్రీ, మూడవ స్థానం కోకిలప్రియ , మొదటి కన్సోలేషన్ బహుమతి జగత్చంద్ర, రెండోవ కన్సోలేషన్ బహుమతి ఆవివ్ రాహుల్ కైవసం చేసుకోవడంతో పాటు వ్యాసరచన పోటీలో జాస్మితశ్రీ మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్. వి. నాగేంద్ర కుమార్ చేతుల మీదుగా బహుమతులను అందజేసి అభినందించారు.

## ప్లాస్టిక్‌పై కఠిన చర్యలు..

**పర్యావరణ హిత ఎంపికలకు కేఎంసీ ప్రోత్సాహం**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త నవంబర్ 29:
కమిషనర్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఈరోజు జరిగిన సమావేశంలో అధికారులు ఆదేశించబడ్డారు.రాబోయే 15 రోజులు ప్లాస్టిక్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ప్రతి షాపుకు కేఎంసీ తరఫున 1 కిలో బయోడీగ్రేడబుల్ కవర్లు ఉచితంగా అందించి వాటి వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.కమిషనర్ మాట్లాడుతూ, మూడు నెలల్లో భూమిలో కలిసిపోయే బయోడీగ్రేడబుల్ కవర్లు పర్యావరణానికి హాని కలిగించవని, అందువల్ల ప్లాస్టిక్‌కు బదులుగా బయోడీగ్రేడబుల్, క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగులు వాడాలని తెలిపారు. అవగాహన కార్యక్రమాల అనంతరం సూచనలు పాటించని వ్యాపార సంస్థలపై ఫైన్స్ విధించే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు, వ్యాపారి భాగస్వామిగా మారి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.



## రేచగట్టె పోస్టులు పెడితే కఠిన చర్యలు: సీఐ షరీఫ్

ఖమ్మం అర్బన్, నవంబర్ 29(ప్రభాత వార్త)
సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విషపూరిత వ్యాఖ్యలు, రేచగట్టె పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని రఘునాథపాలెం ఇన్స్పెక్టర్ షరీఫ్ హెచ్చరించారు. శుక్రవారం ఆయ నమాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలపై శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఇతరుల మనో భావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు



సామాజి కమాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజి కమాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు. ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం షేర్ చేయడం నేరంగా పరిగణించ బడుతుందన్నారు. ఏ గ్రూప్ లోనైనా అలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడిన్ కూడా బాధ్యుడిగా పరిగణిస్తామని తెలిపారు. నిబంధనలను అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# మణుగూరులో సర్పంచ్‌లకు 83, వార్డులకు 431 నామినేషన్లు

**- మణుగూరు ఎంపీడీవో టి.శ్రీనివాసరావు**



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 29:** మణుగూరు మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాలకు నామినేషన్ల భారీగా దాఖలు అయ్యాయి. మండలంలో 14 గ్రామపంచాయతీలు 132 వార్డులు ఉండగా సర్పంచ్ ల స్థానాలకు 83 మంది అభ్యర్థులు, వార్డు సభ్యుల స్థానాలకు 431మంది అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేసినట్లు శనివారం మణుగూరు ఎంపీడీవో టి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని బుగ్గ 3, దమ్మక్కపేటలో6, గుట్టమల్లారం5, ఇప్పల సింగారం3, కట్టు మల్లారం3, కూనవరం7, లంక మల్లారం3 ముత్యాలమ్మ నగర్4, పగిడేరు6, రామానుజవరం11, సమితి సింగారం10, సాంబాయిగూడెం7 తిర్లాపురం10,తోగ్గూడెం5.చొప్పున నామినేషన్లు 83 మంది సర్పంచ్ ల స్థానాలకు అభ్యర్థులు దాఖలు చేసినట్లు, మండలంలోని బుగ్గ 11, దమ్మక్కపేటలో27, గుట్టమల్లారం 19, ఇప్పల సింగారం20, కట్టు మల్లారం17, కూనవరం53, లంక మల్లారం19 ముత్యాలమ్మ నగర్29, పగిడేరు25 రామానుజవరం57, సమితి సింగారం56, సాంబాయిగూడెం36 తిర్లాపురం43,తోగ్గూడెం 19చొప్పున నామినేషన్లు 431 మంది వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మణుగూరు డిఎస్పి వి. రవీంద్రారెడ్డి పర్యవేక్షణలో మణుగూరు సిఐ పాటి నాగబాబు ఆధ్వర్యంలో ఇద్దరు ఎస్ఐలు సిబ్బందితో కలిసి విస్తృతంగా పెట్రోల్ నిర్వహించడంతోపాటు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.




# అంబేద్కర్ పార్కులో వాకింగ్ ట్రాక్ మరమ్మతులు చేపట్టాలి

**- మణుగూరు ఏరియా టీబీజీ కేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 29 :**



సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యుల సంపూర్ణ ఆరోగ్యం కోసం మణుగూరు ఏరియాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్క్ లో వేసిన వాకింగ్ ట్రాక్ రహదారి పూర్తిగా దెబ్బతిని పాదచారులకు ఇబ్బందిగా మారిందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఏరియా టిబిజికె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం విలేకరుల తో మాట్లాడారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వాకింగ్ ట్రాక్ పై ఉన్న మట్టి కొట్టుకుపోయి రాళ్ళు పైకి లేచి ఉన్నాయని వాటి గుండా నడిచే పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. యాజమాన్యం ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే పార్క్ నిర్వాహకుల నిరక్ష్య్లం తో వాకింగ్ ఇబ్బందిగా మారిందని తెలిపారు. సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ట్రాక్ రహదారి మెరుగు పరచాలని ఆయన కోరారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**- మణుగూరు ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు**

**దుర్గం సుమతి రామచందర్**



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 29:**

మహిళలు ఆర్థికంగా ఎదగాలని, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యాజమాన్యం అనేక రకాల వృత్తి విద్యా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి అందులో మహిళలకు తర్ఫీదు ఇస్తుందని మణుగూరు ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ అన్నారు. శనివారం ఆమె మణుగూరు ఏరియా పీవీ కాలనీ సేవా సమితి భవన్ లో సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో టైలరింగ్, జ్యూట్ బ్యాగ్ తయారీ వంటి వృత్తి విద్యా కోర్సులకు ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించి మాట్లాడారు. మహిళల సాధికారత కోసం సింగరేణి ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. కుటుంబాలలోనే కాక సమాజంలో కూడా మహిళలు ఆర్థికంగా బలపడేలా చేసేందుకు వృత్తి విద్య కీలక సాధనం అన్నారు. మణుగూరు ఏరియాలో 2002 నుంచి వివిధ శిక్షణ కార్యక్రమాల ద్వారా పలువురు మహిళలు ఇళ్లలోనే ఆదాయ వనరులు సృష్టించుకుని విజయవంతమైన స్వయం ఉపాధి దారులుగా ఎదిగారన్నారు. అదే ఉత్సాహంతో ఈ కొత్త శిక్షణా కోర్సుల్లో చేరిన మహిళలు తమ ప్రతిభను మరింతగా వికసింపజేసుకుని చిన్న యూనిట్లు పెట్టు కోవాలన్నారు. ఈ శిక్షణను పూర్తిచేసిన వారికి హైదరాబాద్ ఖాదీ గ్రామోద్యోగ్ మహావిద్యాలయ్ వారు అందజేసే సర్టిఫికెట్లు భవిష్యత్ ఉపాధి అవకాశాలకు దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) ఎస్. రమేశ్ , ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, సేవ సెక్రటరీ షాకీరా, సేవా సభ్యులు పెద్ద సంఖ్యలో శిక్షణ పొందుతున్న మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మొదటి విడత నామినేషన్ ప్రక్రియ

**పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 29:**



స్థానిక పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీలలో మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ శనివారంతో ప్రశాంతంగా ముగిసింది. మండల పంచాయతీ అధికారి సంకీర్త్ తెలిపిన వివరాల ప్రకారం23 గ్రామ పంచాయతీలలోని 202 వార్డులకు గాను 531 సభ్యుల నుంచి నామినేషన్ లు దాఖలు అయ్యాయి.అదేవిధంగా23 గ్రామ పంచాయతీలకు సంబందించిన సర్పంచ్ లకు121 మంది సభ్యులు తమ నామినేషన్ లు దాఖలు చేసినట్లు అధికారులు వివరాలు వెల్లడించారు. నామినేషన్ దాఖలు చేసే కార్యాలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్‌రావు సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ లు సిబ్బందితో పెట్రోలియం నిర్వహించి నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకున్నారు.భద్రతా చర్యల నిర్వహణను మణుగూరు డిఎస్పి వంగా రవీందర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు.

# మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి 83 శాతం నమోదు.

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 29:**



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా ఈ నెలలో 83 శాతం ఉత్పత్తి సాధించిట్లు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్ తెలిపారు.ఆయన శనివారం జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో మీడియాతో సమావేశంలో మాట్లాడారు. ఈ నెలలో మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 10 లక్షల 58 వేల 500 టన్నులకు గాను 8 లక్షల 81 వేల 433 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిన్నట్లు, ఏరియాలో బొగ్గు ఉత్పత్తి 83 శాతం నమోదైందని అన్నారు. అలాగే 01 ఏప్రిల్ నుండి 29 నవంబర్ వరకు ప్రోగ్రెస్సివ్ బొగ్గు ఉత్పత్తి 72 లక్షల 69 వేల 500 టన్నుల లక్ష్యానికి గాను 68 లక్షల 15 వేల 358 టన్నులు సాధించిన్నట్లు, బొగ్గు ఉత్పత్తి 94 శాతం నమోదైందని అన్నారు.ఈ నెలలో మణుగూరు ఏరియా 8 లక్షల 32 వేల 631 టన్నుల బొగ్గును రవాణా చేయటం జరిగిందని, అలాగే 01 ఏప్రిల్ నుండి 29 నవంబర్ వరకు ప్రోగ్రెస్సివ్ గా 66 లక్షల 75 వేల 963 టన్నులు రవాణా చేయడం జరిగిందన్నారు. ఈ నెలలో ఓవర్ బర్డన్ డిపార్ట్ మెంటల్ గా 15 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 13 లక్షల 47 వేల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగిందని, 90 శాతం నమోదైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ కొండాపురం వేణు మాధవ్ , ఏజిఎం (ఐఈడి) సిహెచ్ రాంబాబు , డిజిఎం (పర్సనల్) ఎస్.రమేష్, డివైసిఎంఒ డాక్టర్ జ్యోతిర్మై , ఏరియా సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ అధికారిని కల్లేపల్లి స్వప్న, డివైఎస్ఈ డివిఎస్ఎన్ ప్రవీణ్ , సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# నాగేశ్వరరావు కుటుంబానికి ఆర్థిక సాయం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 29:**



మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన కోరం నాగేశ్వరరావు గత పది రోజుల క్రితం కిడ్నీ వ్యాధితో బాధపడుతూ కన్నుమూశారు. దుఃఖంతో ఉన్న బాధిత కుటుంబాన్ని శనివారం గ్రామస్తులు పలువురు పరామర్శించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామస్తుడు కొర్సా రమేష్ బాధిత పేద కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉసికల వెంకటేశ్వర్లు, మలకం వీరభద్రం, మలకం నాగరాజు, కల్తి హనుమంతరావు, కుంజ సతీష్, ఈసం రవీందర్, మందరకల తిరుమలేష్ పలువురు పాల్గొన్నారు.

# అన్ని గ్రామ పంచాయతీల్లో సిపిఎం పోటీ

**- జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి శ్రీధర్**




**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 29:** డిసెంబర్ 17న జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో జూలూరుపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులు పోటీలో ఉంటారని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ తెలిపారు. శనివారం జూలూరుపాడు పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఇవాళ గ్రామాల్లో ఏకగ్రీవాల పేరుతో జరుగుతున్న ప్రయత్నాలు అప్రజాస్వామికమని అన్నారు. జిల్లాలోని వివిధ గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న ఏకగ్రీవాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. ఏకగ్రీవ ఎన్నికల వల్ల కేవలం పెత్తందారులు, ధనవంతులకు మాత్రమే రాజకీయ అవకాశం ఉంటుందని అన్నారు. ఏకగ్రీవ ఎన్నికల ద్వారా ప్రజలు రాజ్యాంగం కల్పించిన ఓటు వేసే హక్కును, ఎన్నికల్లో పోటీ చేసే ప్రజాప్రతినిధిని ఎన్నుకునే హక్కు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి యాస నరేష్, చందర్ రావు, గార్లపాటి వెంకటి, కనకరత్నం, రాధాకృష్ణ, దారావత్ రమేష్, బోడ అబిమిత్ర, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**ఇల్లెందు అర్బన్, నవంబర్ 29, ప్రభాతవార్త:**

తెలంగాణ జాతిపిత కేసీఆర్ త్యాగాలను గుర్తుచేసుకుంటూ ఉద్యమ నాయకుడు, బిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు దిండిగాల రాజేందర్ నాయకత్వంలో శనివారం దీక్షా దివాస్ సందర్భంగా తెలంగాణ తల్లికి పూల మాల వేసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ స్మృతులను కేసీఆర్ చేసిన త్యాగాలు మరువలేన్నారు. 2009 నవంబర్ 29న ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపిన కేసీఆర్ తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో స్మరణ దీక్షకు పూనుకున్నారని, రాష్ట్రం అగ్నిగుండంగా మారిందని పేర్కొన్నారు. ప్రజలంతా రోడ్లమీదకు వచ్చారని, ప్రజా ఉద్యమానికి దిగిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం అయిందని తెలిపారు. కేసీఆర్ దీక్ష విరమించాక తెలంగాణ ప్రజలను వంచన చేస్తూ వలసవాదుల



వత్తిడికి తలొగ్గి ప్రకటనను వెనకకు తీసుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జబ్బార్, టీబీజీకేఎస్ రాష్ట్ర నాయకుడు ఎస్. రంగనాథ్, నాయకులు అబ్దుల్ నబి, భావుసింగ్ నాయక్, వసంతరావు, ఉపేందర్, బీబి, మధార్ బీ, కడగంచి వీరస్వామి, పద్మ, మోనిక, భవాని, భాగ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు చోరీపై ఆగ్రహం 200 మంది సంతకాల ఫారాల అందజేత

**ఇల్లందు, నవంబర్ 29, ప్రభాతవార్త:**

ఇల్లందు మున్సిపాలిటీ రెండో వార్డు పరిధిలోని 90, 91 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓటు చోరీ వ్యవహారంపై స్థానికుల్లో పెరుగుతున్న ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, సుమారు 200 మంది ఓటర్ల సంతకాలతో కూడిన ఫారాలను కాంగ్రెస్ నాయకులు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమర్పించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఓటర్ల సంతకాలతో కూడిన ఫారాలను నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య స్వీకరించారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ప్రస్తావించిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఓటు చోరీకి పాల్పడుతున్న వాస్తవాలను కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంట్ విపక్ష నేత రాహుల్ గాంధీ పక్కా ఆధారాలతో ప్రజల ముందుంచారు" అని పేర్కొన్నారు. అలాగే, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించే వరకు పార్టీ శ్రేణులు కట్టుదిట్టంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమల్, మహమూద్, మల్లీశ్వరి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎస్సై సూర్యం సేవలు అభినందనీయం

**ఇల్లందు, నవంబర్ 29, ప్రభాతవార్త:** ఎస్సై



సూర్యం సేవలు అభినందనీయమని ఇల్లందు డిఎస్పి చంద్ర భాను, సిఐ తాటిపాముల సురేష్ అన్నారు. పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు విశిష్ట సేవలు అందించి పోలీసులకు ఆదర్శప్రాయంగా నిలిచాడని సూర్యం సేవలను కొనియాడారు. శాంతి భద్రతల ను కాపాడటంలో కేసుల శోధనలో ఎంతో పట్టుదలతో బాధ్యతాయుతంగా వ్యవహరించారని అన్నారు. ఎస్సైగా సూర్యం పదవి విరమణ చేసినప్పటికీ అందరికీ గుర్తుండిపోయే వ్యక్తి అని అన్నారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాదరావు

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను అదనపు డిసిపి (లా అర్డర్) ప్రసాద్ రావు శనివారం సందర్శించారు. కొణిజర్ల, తనికెళ్ళ, మంచుకొండ, అమ్మపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ ముగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చెసిన అదనపు పోలీస్ బందోబస్తుతో నిశితంగా పర్యవేక్షి ంచాలని పోలీస్



అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## రెండో విడత పోలింగ్‌కు నేటి నుంచే నామినేషన్ల స్వీకరణ

**- అభ్యర్థులు ఎన్నికల నియమాలు తప్పనిసరిగా పాటించాలి**

**- నామినేషన్ కేంద్రంలోకి ముగ్గురికే అనుమతి**

**- జిల్లా ఎన్నికల సహాయ అధికారి బయ్యారపు అశోక్**

**చంద్రుగొండ ప్రభాతవార్త:** రెండో విడత ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించినందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. నేటి నుంచే ఆదివారం ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ స్వీకరణ కార్యక్రమం ఉంటుందని జిల్లా సహాయక ఎన్నికల అధికారి బయ్యారపు అశోక్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... చంద్రుగొండ మండలంలో ఉన్న 14 గ్రామపంచాయతీలకు సంబంధించిన నామినేషన్లు సూచించిన గ్రామపంచాయతీ కార్యాలయంలో సమర్పించాలన్నారు. 1) చంద్రుగొండ, బెండలపాడు, కు సంబంధించిన నామినేషన్లు చంద్రుగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో, 2) రావికంపాడు, పోకలగూడెం, వెంకటాయ తండా, కు సంబంధించిన నామినేషన్లు రావికంపాడు




గ్రామపంచాయతీ కార్యాలయంలో, 3) గానుగపాడు, మంగయ్య బంజర, రేపల్లెవాడ, తుంగారం, తిప్పనపల్లి, కు సంబంధించిన నామినేషన్లు గానుగపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో, 4) దామరచర్ల, సీతాయిగూడెం, మద్దుకూరు, గుర్రంగూడెం, కు చెందిన నామినేషన్లు దామరచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో సమర్పించాలన్నారు. నామినేషన్ పత్రం సమర్పించే అభ్యర్థులు తమ వెంట ఇద్దరినీ మాత్రమే నామినేషన్ కేంద్రంలోకి అనుమతించబడుతుందన్నారు. అలాగే చంద్రుగొండ నామినేషన్ కేంద్రానికి ఆర్ఓ గా ఏ వెంకటేశ్వరరావు, దామరచర్ల ఆర్ఓ గా జే రంజిత్ కుమార్, రావికంపాడు ఆర్ఓ గా ఎం సాయి కృష్ణ, గానుగపాడు ఆర్ఓ గా జి అనూష నామినేషన్ల ప్రక్రియ నిర్వహిస్తారని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నియమాలని పాటించాలన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## అభివృద్ధిలో తెలంగాణ టాప్ ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు, నవంబర్ 29, ప్రభాతవార్త:**



అభివృద్ధిలో తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో గల కొమురం భీమ్ భవన్ లో రూ. 24 లక్షలతో డియంఎఫ్టి నిధుల ద్వారా అదనపు పనులు పూర్తి కావడంతో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ద్వారా నిధులు తీసుకువస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వంపై పనికి మాలిన విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలను గెలివడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ రాంబాబు, పీఏసిఎస్ ఛైర్మన్ మెట్ల కృష్ణ, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, నాయకులు మడుగు వెంకటలక్ష్మి, పూనెం సురేందర్, పాయం కృష్ణ ప్రసాద్, తాటి బిక్షం, బొల్లి రాజు, సువర్ణపాక సత్యనారాయణ, మూతి కృష్ణ, కాకటి భార్గవ్, చెన్నూరి శ్రీను, దండుగుల శివ, పెద్దినేని హరినాథ్ బాబు, సుదర్శన్ కోరీ, జాఫర్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఖమ్మంలో 108 కుండముల గాయత్రి మహాయజ్ఞంలో పాల్గొనండి

**ఇల్లందు, నవంబర్ 29, ప్రభాతవార్త:**



రాష్ట్ర జాగరణ, శారీరిక, మానసిక ఆరోగ్యం, కుటుంబ సుఖశాంతులకు వాతావరణ కాలుష్య నివారణ కోసం ఖమ్మంలో డిసెంబర్ 12, 13,14 తేదీలలో జరగనున్న 108 కుండముల గాయత్రి మహా యజ్ఞంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని గాయత్రి పరివార్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ శనివారం కోరారు. స్థానిక గాయత్రి పరివార్ యజ్ఞశాలలో ప్రసారం సామాగ్రి, కరపత్రాలు, వాల్ పోస్టర్లు, బ్యానర్లు ఆవిష్కరించి, అఖండజ్యోతి శతాబ్ది ఉత్సవాలు,మాత భగవతీదేవి శర్మ జన్మశతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్‌లో హరిద్వార్ పండితులచే చేపడుతున్న దీపయజ్ఞం, గాయత్రి మహాయజ్ఞం, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొనదలిచే వారికి ఎలాంటి రుసుము లేదని తెలిపారు. యజ్ఞ కార్యక్రమంలో పాల్గొనవలసిన వారికి గాయత్రి పరివార్ నుండి అందజేయబడ్డ ప్రచార సామాగ్రితో సర్వ వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రజలు తమ శారీరిక, మానసిక శాంతి కోసం, పరిశుభ్ర వాతావరణం కోసం ఈ పుణ్యకార్యంలో తప్పక భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుకృప బాలకృష్ణ, సత్యనారాయణ, సరోజినీ, గాయత్రీ పరివార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదవులకు జనాభా పరంగా హక్కులు కల్పించాలి.

కామేపల్లి, నవంబర్ 29 (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్రంలో 18 శాతం ఉన్న యాదవులకు జనాభా నిష్పత్తిలో హక్కులు కల్పించాలని ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చి త్తారు సింహాద్రి యాదవ్ ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. జుబ్లీ హిల్స్ ఉప ఎన్నికలోఎమ్మెల్యే నవీన్ యాదవ్ మెజారిటీతో విజ యం సాధించిన సందర్భంగా శనివారం హైదరాబాదులో రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నవీన్ యాదవ్ కు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. సన్మానంలో మల్లి బాబు యాదవ్ చట్టసభలో యాదవుల సమస్యల్ని ప్రస్తావించడానికి శాసనసభ్యునిగా అడుగుపె డుతున్న నవీ న్ యాదవ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి కోదాడ శ్రీనివాస్ యాదవ్, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,రేఖ మురళి,మారుతి ఎట్టయ్య,పుట్టా ఉపేంద ర్,పల్లెబోయిన శ్రీనివాస్ వర్ధబోయిన నర సింహారావు,మొరి మేకల నాగేశ్వరరావు, తోడేటి లింగరాజు,బరిగల రామ్మూర్తి,అం గడాల అనిల్, సంగం బిక్షపతి యాదవ్, వాకదాని కోటేశ్వరరావు,మేకల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుణ్య పురం గ్రామ సర్పంచ్ పదవి ఏకగ్రీవం



వైరా రూరల్ నవంబర్ 29 (ప్రభాతవార్త )

వైరా మండలం పుణ్యపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన యంగల మరియమ్మ గ్రామ ప్రజలకు శాసనసభ్యులు రాందాస్ నాయక్ అభినందనలు తెలిపారు వైరా మండలం పుణ్యపురం గ్రామపంచాయతీ ని ఏకగ్రీవం చేసుకొని సర్పంచ్ యంగల మరియమ్మ గ్రామప్రజలు కాంగ్రెస్పార్టీనాయకులు వచ్చిమ ఎమ్మెల్యేని కలిశారు ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ గతంలో పుణ్యపురం గ్రామానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని అక్కడ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజా ప్రభుత్వాన్ని అక్కడి నుంచే ప్రారంభించే ఊరి అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా పరిపాలనను పుణ్య పురం గ్రామంలో అమలు చేసినందుకు కృతజ్ఞతగా గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ గ్రామాన్ని ఏకగ్రీవం చేసి సర్పంచ్ మరియమ్మ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన అన్నారు. .ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సి రెడ్డి, నాగబోయిన కృష్ణ, గద్దె మల్లికార్జున్, యంగల కృష్ణ, జోనేబోయిన వెంకటేశ్వర్లు, ఆవల నాగబాబు, వాకదాని నాగరాజు, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, ఏదునూరి సీతారాములు, మచ్చ వెంకటేశ్వరరావు (బుజ్జి), పమ్మి అశోక్, కట్ల సంతోష్, పణితి శ్రీను, శీలం చంద్రశేఖర్ రెడ్డి, తుమ్మపల్లి కృష్ణారావు, పుల్లం రాజు, కొండల రాజు, సైదులు రాజు, ఊరుకొండ నాగేశ్వరావు, నారపోగు రవి, మేరుగు వెంకటి, గద్దె శ్రీనివాసరావు, అప్పారావు, నాగబోయిన నాగేశ్వరరావు, కంభం పాటి కరుణాకర్ రావు, బట్టు యాలాద్రి,మేగనం మహి, పాల్గొన్నారు....

## నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ డీసిపి

కొణిజర్ల నవంబర్ 29 ప్రభాత వార్త:

గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను అదనపు డిసిపి (లా అర్డర్) ప్రసాద్ రావు సందర్శించారు.మండల పరిధిలో కొణిజర్ల, తనికెళ్ళ, అమ్మపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ ముగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చెసిన అదనపు పోలీస్ బందోబస్తుతో నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఆయన వెంట స్థానిక ఎస్సై సూరజ్, సిబ్బంది ఉన్నారు.

## పేట ఏరియా వైద్యశాలలో 48గంటల్లో పదకొండు కాన్పులు



అశ్వారావుపేట రూరల్, నవంబర్ 29 ప్రభాతవార్త:

అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ రాధ రుక్మిణి, ప్రసూతి వైద్యురాలు డాక్టర్ మోనిక ఆధ్వర్యంలో 48గంటల్లో పదకొండు మందికిపురుడు పోశారు. అందులో ఎనిమిది సాధారణ కాన్పులు కాగా, మూడు ఆపరేషన్ చేసి పురుడు పోశారు.రోగులు ప్రభుత్వ ఆసుపత్రి మీద నమ్మకానికి ఈ సంఘటన నిదర్శనం గా చెప్పొచ్చు. ఖర్చు తో కూడుకున్న వైద్యాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోఉచితంగా చేస్తున్నారు. బిడ్డ ఎదుగుదల చూపే టిఫా స్కాన్ వంటి అత్యాధునికయంత్రాలు అందుబాటులో ఉండడం, ఇతర సదుపాయాలు కల్పించడం తో ఇక్కడ రోగులతాకిడి పెరిగింది. ఇటీవల అశ్వారావుపేటలో స్థానిక ఎం ఎల్ ఏ ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ సూచన మేరకు ఒక పిల్లల వైద్యుడు, అదనంగా ఒక ప్రసూతి వైద్యురాలు, మత్తు వైద్యుడిని డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు నియమించారు. నాటినుండి ప్రసూతి వైద్యులు 24గంటలు అందుబాటులో ఉండడంతో ప్రసూతి సేవలు మెరుగుపడి నెలకి 10 నుండి 50కి పైగా ప్రసవాల సంఖ్య పెరిగింది. ఆసుపత్రి సేవల పట్ల అశ్వారావుపేట పరిసర ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గైనిక్ డాక్టర్ మోనిక, పిల్లలు డాక్టర్ ప్రకాష్, మత్తు డాక్టర్ కృష్ణ ప్రసాద్, ఆసుపత్రి హెడ్ నర్సింగ్ ఆఫీసర్ మంగతాయారమ్మ, నర్సింగ్ ఆఫీసర్ సుజాత, వీరాకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## టెట్ మినహాయింపు ఇవ్వాలి

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త:



ప్రస్తుతం ఇన్ సర్వీసులో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులకు 2010 సంవత్సరం కంటేముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలనితెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గట్టిగుండ్ల దుర్గయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం జరిగిన సమావేశంలో దుర్గయ్యమాట్లాడుతూ సర్వీసులో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులు సర్వీస్ లో కొనసాగాలన్నా, ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ క్వాలిఫై కావాలనడం అసమంజసమని, గతంలో నిర్వహించిన డీఎస్సీ నోటిఫికేషన్లలో సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ ప్రస్తావన లేదని 20 నుండి 30 సంవత్సరములు సర్వీసును కలిగిన సీనియర్ ఉపాధ్యాయులను ఇప్పుడు టెట్ క్వాలిఫై కావాలనడం సమంజసం కాదని అన్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ నిబంధనలను మార్చి సీనియర్ ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగించాలని కోరారు.

## ఏడవ సారీ ఆ పంచాయతీలో ఎన్నిక ఏకగ్రీవమే రాష్ట్రంలోనే పాత లింగాల ఆదర్శం

కామేపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పాత లింగాల పంచాయతీ సర్పంచ్ గా కిన్నెర సుజాత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శనివారం గ్రా మంలో గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ శ్రేణు లు సమావేశమై సమిష్టిగా సర్పంచ్ గా కిన్నెర సుజాతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు.తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సమక్షం లో ఏకగ్రీవ ఎన్నిక ప్రక్రియను నిర్వహించా రు.దీంతో ఇప్పటివరకు ఈ పంచాయతీలో ఏడు మార్లు సైతం ఏకగ్రీవంగానే ఎన్నిక జరిగింది.ఏకగ్రీవ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పాత లింగాల పంచాయతీ ఆదర్శంగా నిలిచిందని చెప్పడంలో ఎటు వంటి అతిశయోక్తి లేదు.ఏకగ్రీవ ఎన్నిక ల్లో తమ పై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరిస్తున్న గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు,నాయకులకు ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి,సీనియర్ పార్టీ నాయకులు రామ్ రెడ్డి పుల్లారెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి, మాజీ సర్పంచ్ కిన్నెర నాగయ్య,చామంతుల విశ్వనాథం,రమేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త



## పగడాలకు దమ్మపేట కాంగ్రెస్ సర్పంచ్ సీటు

దమ్మపేట, నవంబర్ 29 ప్రభాతవార్త:



పంచాయతీల్లో ఎన్నికల కోలాహలం నెలకొంది. పంచాయతీల వారీగా రిజర్వేషన్లను ఎన్నికల అధికారులు ప్రకటించగా ఆయా పార్టీల నుండి ఆశావ హులు పోటీచేసేందుకు తెరపైకి వస్తున్నారు. ఇక అధికార పార్టీ కాంగ్రెస్ నుండి మండలంలోని ప్రధాన మేజర్ పంచాయతీ అయిన దమ్మపేట పంచాయతీ వైపు అందరిచూపు ఉండగా పలు ఊహాగానాల మధ్య దమ్మపేట జనరల్ మహిళకు కేటాయించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున పగడాల రాంబాబు సతీమణి రమాదేవికి అధిష్ఠానం టికెట్ కేటాయించింది. పగడాల రాంబాబు గతంలో వార్డు సభ్యునిగా పదవి చేపట్టగా దమ్మపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని తన మార్క్‌ను చూపించారు. అంతే కాకుండా అందరితో మంచి అవినాభావ సంబంధాలు ఉండటంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పగడాల అందరి మన్ననలు పొందడం జరిగింది. ఇక దమ్మపేట మేజర్ పంచాయతీ విషయానికి వస్తే ప్రధానంగా మున్నూరు కాపు, గౌడ కులస్థులు, ఆర్యవైశ్యుల ఓటర్లు ఉన్నారు. దీంతో మున్నూరుకాపు వర్గానికి చెందిన పగడాల రాంబాబుకు సర్పంచ్ టికెట్ రావడంతో విజయం తథ్యంగా కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉన్న పగడాల ఆది నుండి ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో మంచి సాన్నిహిత్యం ఉన్న నేపథ్యంలో పగడాల విజయం నల్లేరుపై నడకే అని రాజకీయ విశ్లేషకుల మాట.

## కలిసొచ్చే పార్టీలతో ఎన్నికలలో టిడిపి పొత్తు



దమ్మపేట, నవంబర్ 29 ప్రభాతవార్త:

కలిసొచ్చే పార్టీతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం స్థానిక పార్టీ మండల కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎండి వలీపాషా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ గత పాలకులను గద్దె దించడానికిప్రస్తుత ప్రభుత్వాన్ని ఏర్పాటుకు మన సహకారంతో జరిగిందని తెలిసిన విషయమే అని అన్నారు. జిల్లా టిడిపి కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం ఆదేశంతో తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయాలని గ్రామ మండల నాయకత్వం మొత్తం శ్రమించి తమతో కలిసి వచ్చే పార్టీలతో గ్రామ నేతలు ఎవరికివారు సమన్వయం కుదిరించుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పల్లెల గాంధీ, సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, తెలుగు రైతు అధ్యక్షులుగడ్డిపాటి సత్యనారాయణ, పాల్గొన్నారు.

## సర్పంచ్ పదవికి వేలం నిర్వహిం చారనే ప్రచారం అవాస్తవం

కామేపల్లి,నవంబర్ 29 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం జోగ్గూడెం పంచా యతీ సర్పంచ్ పదవికి వేలం నిర్వహిం చారనే ప్రచారం అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు హట్కర్ శంకర్,సీనియర్ పార్టీ నాయకులు జర్పల ఫుల్ సింగ్,భూక్యా లక్ష్మణ్ అన్నారు.శని వారం వారు కామేపల్లి లో విలేకరులతో మాట్లాడారు.సర్పంచ్ తోపాటు వార్డు స భ్యుల పదవులకు ఆశావాహులందరూ ఆదివారం నామినేషన్ వేసేందుకు సమా యత్తం అవుతున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో గ్రామ పెద్దలు జర్పల ఉద య్,జర్పల గణేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలపై పోలీసులకు శిక్షణ.



వైరా పట్టణం నవంబర్ 29 (ప్రభాతవార్త )

పంచాయతీ ఎన్నికలపై పోలీసులకు శిక్షణ కార్యక్రమం అన్ని వైరా డివిజన్ కల్లూరు డివిజన్లోని పోలీస్ స్టేషన్లలో శనివారం జరిగింది. వైరా ఇంచార్జి ఏసిపి వసుంధర యాదవ్ ఎస్ హెచ్ ఓ సిబ్బందితో రైట్ గేర్ ఎక్విప్మెంట్ ధరించి రక్షణాత్మక చర్యలకు సంబంధించిన మెలుకవలుగురించి డ్రిల్ నిర్వహించారుఅల్లర్ల నియంత్రణపై పోలీసులకు శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. దీనిలో భాగంగా ఆధ్వర్యంలో పోలీసులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో అల్లర్లు, దాడులు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అల్లర్లు, దాడులు జరిగితే పోలీసులు స్పందించే తీరుపై శిక్షణ ప్రదర్శించారు. గుంపుల ద్వారా శాంతి భద్రతలకు భంగం కలిగిన సందర్భంలో పోలీసులు తీసుకోవాల్సిన నియంత్రణ చర్యల గురించి శిక్షణ ద్వారా వివరించారు.

## ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలి

కారేపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త



గ్రామపంచాయతీలలో ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలని పంచాయతీ రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని మండల పంచాయతీ అధికారి రవీంద్ర ప్రసాద్ అన్నారు. సింగరేణి మండలం రావోజీ తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం సందర్శించి గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఎంపీడబ్ల్యూ సిబ్బందికి,పోస్ట్ ఆఫీస్ నందు గతంలో చేసిన ఇన్సూరెన్స్, గడువు ముగియడంతో ఎంపీ ఓ ఆదేశాలతో గ్రామపంచాయతీ, ద్వారా రెన్యువల్ చేసి, ఇన్సూరెన్స్ పత్రాలు పంచాయతీ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి వో మాట్లాడుతూ పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రధాన వీధుల్లో చెత్తాచెదారం లేకుండా చూడడంతో పాటు ఇళ్లలో నీరు బయటకు రాకుండా చూడాలన్నారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంట ఉండేలా చూడాలన్నారు.గ్రామ పంచాయతీకి సంబంధించిన అన్ని రికార్డులు, ప్రధానంగా అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించినవి, సక్రమంగా నిర్వహించాలన్నారు.గ్రామంలో జరిగే వివాహాలు, జననాలు, మరణాల రికార్డులను పంచాయతీ ఆధ్వర్యంలో నమోదు చేయాలన్నారుగ్రామంలోని వ్యక్తిగతఆస్తుల మ్యుటేషన్ (పేరు మార్పిడి)పై పంచాయతీ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు.పంచాయతీ సమావేశాలతీర్మానాలను ప్రొసీడింగ్ బుక్లో నమోదు చేయాలని ఈ పుస్తకం ప్రజల తనిఖీకి అందుబాటులో ఉండాలన్నారు .సాధారణ పరిపాలన విధులైన అకౌంట్లు, రికార్డులను సకాలంలో నిర్వహించడం కార్యదర్శి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ సిబ్బంది ఉన్నారు

## ఎంపీ రఘురాం రెడ్డిని కలిసిన డీసీసీ అధ్యక్షులు నూతి

వైరా పట్టణం నవంబర్ 29 (ప్రభాతవార్త )



జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షులు నూతి సత్యనారాయణ పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ భాయ్ ను శనివారం నగరంలోని వారి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి విజయ భాయ్ సత్యనారాయణకు శాలువా కప్పి అభినందించారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఘన విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో , కొప్పుల చంద్రశేఖర్, ముళ్లపాటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## అశ్విని నామినేషన్ కు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



వైరా రూరల్ నవంబర్ 29 (ప్రభాతవార్త )

వైరా మండలం తాటిపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా జవ్వాజి అశ్విని శనివారం నామినేషన్ కార్యక్రమానికి గ్రామంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీతో తరలి వెళ్లారు. నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరిన అశ్విని నాగరాజు దంపతులు తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకుని అనంతరం గ్రామంలోని ఆలయ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా పలువురు అశ్విని నాగరాజు దంపతులను భారీ పూలమాలతో సన్మానించారు .అనంతరం జవ్వాజి అశ్విని నాగరాజు మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామపంచాయతీ అభివృద్ధికి చేయూతను అందించే విధంగా పరిపాలన అందిస్తానని ,ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో పంచాయితీకి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, ప్రతి ఒక్కరూ మీ ఇంటి బిడ్డల మీ కూతుర్ల ఆశీర్వదించి ఈనెల 11న జరిగే స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గరికపాడు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా శీలం నాగమణి నామినేషన్

. వైరా రూరల్ నవంబర్ 29 (ప్రభాతవార్త)

శీలం సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ..వైరా మండలంలోని గరికపాడు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా శీలం నాగమణి నామినేషన్ దాఖలు చేశారు. శనివారం గ్రామంలో అధికారులకు ఆమె నామినేషన్ పత్రాలను అందించారు. కాంగ్రెస్ పార్టీలో ఆమె భర్త సురేందర్ రెడ్డి సుదీర్ఘ కాలం పాటు సేవలందించారు. గతంలో అనేక పదవులను పొందిన ఆయన గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలో పంచాయతీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయనకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ నాయకులు తమ మద్దతు ప్రకటించారు. గరికపాడు గ్రామం నుంచి మంచి ప్రజాధారణ కలిగిన నాయకులుగా గుర్తింపు కలిగి ఉండటం గ్రామ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించారు. గ్రామం సర్పంచిగా శీలం నాగమణి గెలిచే అవకాశాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాకంటి వెంకటస్వామి, తెల్లూరి భూషణం, సంగీతపు నరసింహారావు, నల్లటి రామారావు, సంగీత సైదులు, మాగంటి అప్పయ్య, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు ఏర్పాటు చేయాలని గ్రామస్తుల అందోళన




కారేపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త:

కంకరతేలిన రహదారిపై నరకయాతన పడుతున్నామని ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవటం లేదని ఆరోపిస్తూ శనివారం రేగులగూడెం గ్రామపంచాయతీ ప్రజలు అందోళనకు దిగారు. 2006లో ప్రధానమంత్రి సడక్ యోజన క్రింద గేటుకారేపల్లి రైల్వే గేటు నుండి అనంతారం మీదిగా గోవింద్‌తండా వరకు బీటీ రోడ్డు మంజూరైంది. అయితే గుత్తేదారు పనులు మధ్యలోనే నిలిపి వేయటంతో 20 ఏండ్లుగా కంకర తేలిన రహదారిపై రాకపోకలు సాగిస్తూ 10 గ్రామాల ప్రజలు అవస్థులు పడుతున్నారు. అనంతారం నుండి గోవింద్‌తండా వరకు తర్వాత కాలంలో బీటీ అయినా రైల్వే గేట్ అనంతారం 2 కిలోమీటర్లు మాత్రం బీటీ కాలేదు. ఈ విషయమై మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీలు, కలెక్టర్లకు వినతులు ఇచ్చినా స్పందన లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణానికి స్పష్టమైన హామీ ఇవ్వకుంటే స్థానిక సంస్థల ఎన్నికలను సైతం బహిష్కరిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు ఈసం ఐలయ్య, పిట్టల వెంకటేశ్వర్లు, ఆవుల కృష్ణసాగర్, రెడ్డిబోయిన రాంకోటి, ఆవుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## 3న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతి ప్రమాణ స్వీకారం

వైరా పట్టణం నవంబర్ 29 (ప్రభాతవార్త)



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షునిగా నూతి సత్యనారాయణ గౌడ్ డిసెంబర్ ఒకటి సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్లో ప్రమాణ స్వీకారం చేయనట్టు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలియజేశారు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్లు నాయుడు సత్యనారాయణ రాయల నాగేశ్వరరావు పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి వైరా సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి రాందాస్ నాయక్ ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారని. దుర్గాప్రసాద్ తెలిపారు జిల్లాలోని మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆత్మ కమిటీ చైర్మన్లు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు బ్లాక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రస్తుతం మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జయప్రదంచేయాలని కోరారు.

## నేటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి

వైరా పట్టణం నవంబర్ 29 (ప్రభాతవార్త,)

వైరా డాక్టర్స్ అసోసియేషన్ లయన్స్ క్లబ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో నేడు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే మెగా హెల్త్ క్యాంపు జయప్రదం చేయాలని వైరా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దారెల్లి కోటయ్య అధ్యక్షతన జరిగిన క్యాంప్ కోర్ కమిటీ సభ్యులు సమావేశంలో డాక్టర్ కాప మురళీకృష్ణ డాక్టర్ నీలా సతీష్ కుమార్ తెలిపారు. ఈ మెగా హెల్త్ క్యాంపు స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభిస్తారని తెలిపారు శారద నర్సింగ్ నందు జరిగిన హెల్త్ క్యాంప్ కోర్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఖమ్మం ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ వారి సౌజన్యంతో జరుగు ఈ హెల్త్ క్యాంపు ను తొమ్మిది విభాగాలుగా విభజించామని తెలిపారు. రిజిస్ట్రేషన్ కమిటీ డయాగ్నస్టిక్ కమిటీ ల్యాబ్ కమిటీ ఫార్మసీ కమిటీ ఫుడ్ కమిటీ ఏర్పాటు చేశామని విభజించిన విధంగా పేషెంట్స్ కు సేవలందించాలని వారు తెలిపారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు జరిగే ఈ హెల్త్ క్యాంప్ నందు హెచ్ బి డబ్ల్యు ఈసీజీ టు డి ఈ సి ఓ షుగర్ టెస్ట్ లు అన్ని ఉచితంగా నిర్వహిస్తారని వారు తెలిపారు. ఎనిమిది రకాల సేవలను ఈ హెల్త్ క్యాంప్ నందు ప్రజలకు అందిస్తామని కావున ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పట్టణప్రజలందరూ వినియోగించుకోవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో హెల్త్ క్యాంపు కమిటీ సభ్యులు ఉంద్రు శ్యాంబాబు నూకల ప్రసాదరావు గజ్జల కృష్ణమూర్తి మాదినేని సునీత తోటకూర శ్రీకాంత్ చింతలపూడి వెంకటేశ్వరరావు చింతోజు నాగేశ్వరరావు డాక్టర్ రాజేశ్వరి పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ లో అల్లర్ల నియంత్రణ డ్రిల్

ఏన్కూరు,నవంబర్ 29, ప్రభాతవార్త :

గ్రామపంచాయతీ ఎన్నికలపై పోలీసులకు శిక్షణ కార్యక్రమంను కల్లూరు డివి జన్‌లో పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఐ పీఎస్ అధికారి ఆదేశాల మేరకు..అల్లర్ల నియంత్రణ డ్రిల్ కార్యక్రమాలను ని ర్వహించారు.దీనిలో భాగంగా..మండల కేంద్రమైన ఏన్కూరు పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ నారబోయిన సంధ్య ఆధ్వర్యంలో పోలీసులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ప్రతి పోలీస్ స్టేషన్‌లో పూర్తి సిబ్బంది భాగస్వామ్యం నిర్ధారిం చబడిందని..షీల్డ్ నిర్మాణాలను..అడ్వాన్స్ రిట్రీట్ కదలికలను..లాఠీని ఉప యోగించడం మరియు గుంపును చెదరగొట్టే వ్యూహాలను అభ్యసించారు.ఈ డ్రిల్ ఎల్ మరియు వో పరిస్థితులలో యూనిట్ సంసిద్ధతను..జట్టు సమన్వ యాన్ని మరియు వేగవంత మైన ప్రతి స్పందనను బలోపేతం చేయడానికి స హాయపడుతుందని ఎస్ఐ సంధ్య తెలిపారు.కార్యక్రమంలో ఏన్కూరు పోలీ సు సిబ్బంది పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పరామర్శలు...

**సత్తుపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మండలంలోని, సరిహద్దు మండలమైన దమ్మపేట మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను రాష్ట్ర పీసీసీప్రధానకార్యదర్శిఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు శనివారం పరామర్శలు చేశారు. మండలం పరిధిలోని, రుద్రాక్షపల్లి గ్రామం లో కీ " శే " లు గాదె సత్యనారాయణ రెడ్డి ఇటీవల మరణించగా వారి స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం సరిహద్దు మండలం అయినదమ్మపేట మండలం, నాగుపల్లి గ్రామం లో ఫారెస్ట్ ప్లాంటేషన్ వాచ్చర్ కీ " శే లు పెంకే ఆరోగ్యం ఇటీవల మరణించగా



వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కందిమల్ల కృష్ణారావు, భీమ్ రెడ్డి సుబ్బారెడ్డి, జర్నలిస్ట్ సంఘం ఐజేయు రాష్ట్ర నాయకులు షేక్ ఖాదర్ బాబా, తదితరులు ఉన్నారు.

## సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి

**- ఎస్సై హరిత**

**కల్లూరు, నవంబర్ 29, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలపై ఎన్నికలు సందర్భంగా ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్సై హరిత తెలిపారు. మండల పరిధిలోని చెన్నూరు, చిన్న కోరుకొండి ,చంద్రు పట్ల, పెద్ద కోరుకొండి ,తాళ్లూరు వెంకటాపురం ,ఆయా గ్రామాలు సమస్యాత్మకంగా ఉన్నాయని ఎన్నికల సమయంలో ఈ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రత్యేకమైన అవగాహన కార్యక్రమాలు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసామని ఎస్ఐ పేర్కొన్నారు .ఎలాంటి అల్లర్లు



సమస్యాత్మక సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు పోలీస్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో రౌడీషీటర్లు చెన్నూరు, చంద్రుపట్ల, చిన్న కోరుకొండి ,పెద్ద కోరుకొండి ,గ్రామాలలో ఉన్న రౌడీషీటర్లను బైండోవర్ పై కల్లూరు మేజిస్ట్రేట్ వద్ద ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు .ఓటర్లు గ్రామస్థాయిలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు సహకరించాలని లేనిచో అల్లర్లు సృష్టిస్తే క్రిమినల్ కేసులు తప్పవని ఎలాంటి వారినైనా వదిలేది లేదని హెచ్చరించారు.

## ఎఐసిసి ఆధ్వర్యంలో ఘన సన్మానం

**- ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోశ్ కుమార్**

**కల్లూరు, నవంబర్ 29, ప్రభాతవార్త:**

టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆంధ్రప్రభ సీనియర్ రిపోర్టర్ ధర్నాసి బాలరాజును ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా, జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీ జిల్లా సభ్యునిగా నియమించడంతో టీజీఎం చర్చ నందు ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఏనోష్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులను అలంకరించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రేయర్



సెల్ జిల్లా అధ్యక్షులు టి నిర్మల్ కుమార్, మండల అధ్యక్షులు ఎబినేజర్, దయాకర్, జాన్ పరంజ్యోతి, కొత్తపల్లి మెషేక్, నతానియేలు, ఒనేసిం, నాగేశ్వరావు, రాజశేఖర్, తిమోతి పలువురు పాస్టర్స్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలలో బిజెపి అభ్యర్థులను గెలిపించండి

**- ఖమ్మం బిజెపి కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ**

**పెనుబల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థలలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఖమ్మం బిజెపి కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ అన్నారు. శనివారం పెనుబల్లి మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు అధ్యక్షతన పెనుబల్లి మండలం గ్రామపంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి గ్రామపంచాయతీలకు డైరెక్ట్ గా నిధులు మంజూరు చేస్తుందని, కేవలం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందన్నారు. మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీలో పెద్ద ఎత్తున బిజెపి అభ్యర్థులు గెలవబోతుందన్నారు. గ్రామ పంచాయతీలు ఒక్క నయాపైసా కూడా ఇవ్వని టిఆర్ఎస్ అభ్యర్థులను ఓడించాలని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ గ్రామపంచాయతీలను పట్టించుకోకుండా నిర్వీర్యం చేసిందన్నారు. గ్రామపంచా యతీలకు కోట్లాది రూపాయల మంజూరు చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని దృష్టిలో పెట్టుకొని బిజెపి అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల వీరంరాజు, పెనుబల్లి మండల ప్రభారి రీగన ప్రతాప్, జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి గాయం నాగరాజు, చిక్కిలాల మంగేష్ రావు, కొనకాల వెంకటస్వామి, పేర్ల మహేష్, తిరుపతమ్మ, రామకృష్ణ, రాము, సుధాకర్, శివకృష్ణ, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కళ్యాణం, అన్నదానం

**పెనుబల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త:** మండల పరిధిలో గల లంకాసాగర్ గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో మార్గశిర మాస శనివారం సందర్భంగా వెంకటేశ్వర స్వామి శాంతి కళ్యాణం జరిగింది. ఈ కళ్యాణం లో వందలాదిమంది భక్తులు పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని కానులారా చూసి తరించారు. ఆనంతరం గ్రామస్తులు సహకారం తో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఆలయ అర్చకులు సూర్య భార్గవ శర్మ కళ్యాణాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐను సన్మానించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**

ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సై బి. దీప్లా ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారని, ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నర్స య్య, ఆర్ఐ కామరాజు పాల్గొన్నారు.






## అయ్యప్ప నామస్మరణతో దేవాలయంలో మారుమోగిన భజనలు...

**సత్తుపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త:**



సత్తుపల్లి పట్టణంలోని జేవియర్ పార్క్ ఎదురుగా కొలువై ఉన్న శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం నందు 24 రోజులుగా నిర్వహిస్తున్న పడి పూజా కార్యక్రమాలు ముగింపు సందర్భంగా అయ్యప్ప నామస్మరణతో ఆలయంలో శుక్రవారం రాత్రి పరిసరాలు పులకించాయి. ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు దోసపాటి అమరలింగేశ్వర రావు కార్యదర్శి బొంతు శ్రీనివాస్ సారథ్యంలో ఆలయ ప్రధానార్చకులు వెంకట సురేష్ ఆచార్యులు పడిపూజ నిర్వహించగా చింతలపూడి వాస్తవ్యులు డోలక్ సుబ్బారావు గురుస్వామి శిష్య బృందం సంకీర్తనతో భక్తులు పరవశులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కార్యవర్గం పడిపూజ కార్యక్రమానికి సహకరించిన భక్తులను స్వామివారి శేష వస్త్రం తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గుడిమెట్ల సోమేశ్వరరావు భీమిశెట్టి శ్రీనివాస్ పోలిశెట్టి శివకుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు రాజు మిరియం సురేష్ హరికృష్ణ గోదా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి శిక్షణ....

**- 390 మంది హాజరైన పిఓలు ఓపీవోలు...**

**సత్తుపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం చేయటంతో సత్తుపల్లి నియోజకవర్గంలో మూడవ దశలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు నియమించబడ్డ పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు శనివారం శిక్షణ ఏర్పాట్లు నిర్వహించారు. జేవియర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఎన్నికల పిఓలు ఓపిఓలకు 390 మంది హాజరవుగా వీరికి వచ్చేనెల17వ తేదీన జరగనున్న గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో ఏ విధంగా ఓటర్లతో ఓటింగ్ నిర్వహించే విధానాన్ని క్లుప్తంగా శిక్షణ అధికారి టిఓటి మధు వివరించారు. ఈ ఎన్నికలు ఉదయం 7 గంటల నుంచి ఒంటిగంట వరకు జరిగే పోలింగ్ కు హాజరయ్యే ఓటర్లతో అధికంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ నమోదయ్యే విధంగా వ్యవహరించాలని శిక్షణ అధికారి మధు సిబ్బందికి సూచించారు. శిక్షణ ఏర్పాట్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ నాగేశ్వరరావు, తాసిల్దారు పున్నం సత్యనారాయణ, పంచాయతీ అధికారి టి కృష్ణ, పర్యవేక్షించారు. ఈకార్యక్రమానికి పోలింగ్ సిబ్బంది హాజరైయ్యారు.



# అప్పుల బాధ తట్టుకోలేక కౌలు రైతు ఆత్మహత్యాయత్నం

### పురుగుల మందు తాగి సెల్ఫీ వీడియోలో వేడుకోలు

నేలకొండపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:



అప్పులు బాధ తట్టుకోలే కఓ కౌలు రైతు ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని శంకరగిరితండా గ్రామానికి చెందిన బాణోత్ వీరన్న (27) అనే కౌలు రైతు వ్యవసాయం లో నష్టాలు తట్టుకోలేక శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. శంకరగిరితండా తో పాటు, ముదిగొండ మండలం లోని మాధాపురం తదితర గ్రామాలలో 10 ఎకరాలు కౌలుకు తీసుకున్నాడు. అందినకాడికల్లా అప్పులు తెచ్చి పత్తి, మిర్చి, వరి పంటలను సాగు చేశాడు. కాలం కలిసిరాక, దిగుబడులు లేక, వ్యవసాయంలో నష్టాలు వచ్చాయి. దాదాపు రూ.15 లక్షల వరకు అప్పులైయ్యాయి. దీంతో శనివారం ఓ పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడి సెల్ఫీ వీడియోను తీసుకున్నారు. ఈ సందర్భంగా సదరు రైతు మాట్లాడారు. వ్యవసాయంలో నష్టాలు వచ్చాయి. ధరలు లేక ఇబ్బందులు పడ్డాను, నష్టాలను పూడ్చలేనంతగా ఉన్నాయి. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి, సబ్సీడీలు ఇవ్వాలి, కౌలు రైతులు కౌలు కట్టలేని వారిని రైతులు కూడ ఆదుకోవాలి అంటూ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. అదే సమయంలో అటుగా వెళ్తున్నా వారు గమనించి వెంటనే ఖమ్మం తరలించారు. ప్రస్తుతం ఓ ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు బాధిత రైతును కాపాడాలని వేడుకుంటున్నారు.

## 32 గ్రామ పంచాయతీలు 300 వార్డులు,10 నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు

నేలకొండపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:



డిసెంబర్ 14 న జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ కేంద్రాలను అధికారులు ఎంపిక చేశారు. నేలకొండపల్లి మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో 300 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించేందుకు 10 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నెల 30వ తేదీ నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు నామినేషన్ ల ప్రక్రియ చేపట్టనున్నారు. నామినేషన్ కేంద్రాలను స్థానిక ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సిహెచ్. శివలు శనివారం పరిశీలించారు. అధికారులను నియమించినట్లు తెలిపారు. నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలు, నామినేషన్ కేంద్రాల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కోనాయిగూడెం గ్రామ పంచాయతీలో కోనాయిగూడెం, ఆచార్లగూడెం, కోరట్లగూడెం. ఆరెగూడెం, కొత్తకొత్తూరు గ్రామ పంచాయతీలో కొత్తకొత్తూరు, సదాశివాపురం, ఆజయ్ తండా, తిరుమలాపురంతండా రాయగూడెంలో అప్పలనరసింహాపురం, రాయగూడెం, కట్టుకాచారం, కొంగర, చెరువుమాదారంలో చెరువు మాదారం, రాజారంపేట, బుద్దారం, నాచేపల్లిలో మంగాపురం తండా, భైరవునిపల్లి, నాచేపల్లి, రాజేశ్వరపురంలో రాజేశ్వరపురం, మూటాపురం, అమ్మగూడెం, శంకరగిరితండా, ముజ్జుగూడెంలో ముజ్జుగూడెం, అనాసాగరం, గువ్వలగూడెం, బోదులబండలో బోదులబండ, పైనంపల్లి, రామచంద్రాపురం, మండ్రాజుపల్లిలో మండ్రాజుపల్లి, సుర్దేపల్లి, చెన్నారం, నేలకొండపల్లి గ్రామ పంచాయతీలో నేలకొండపల్లి గ్రామానికి చెందినవారు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది.

# మాస్ లైన్ అభ్యర్థులను గెలిపించండి

### ప్రజా ఉద్యమాలకు చేయూతను ఇవ్వండి
### మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త



గ్రామ సర్పంచ్ ఎన్నికలలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి ప్రజా ఉద్యమాలకు చేయూతను ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపినిచ్చారు. శనివారం ఖమ్మం రూరల్ మండల పరిధిలోనిఎం.వెంకటాయపాలెం గ్రామంలో పార్టీ గ్రామ కార్యదర్శి బాల్నె యాదగిరి అధ్యక్షతన జరిగిన ఎన్నికల సన్నాహాక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విప్లవ పార్టీలు, కమ్యూనిస్టు పార్టీలు బలపరిచిన అభ్యర్థులు ప్రజా ప్రతినిధులుగా గెలిపించడం ద్వారా ప్రజా ఉద్యమాలు బలపడతాయన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే అవకాశం ఉంటుందన్నారు. పాలక పార్టీలు ఎన్నికల జిమ్మిక్కులు చేసి ఎలాగైనా గెలవాలనే ఉద్దేశ్యంతో అనేక రకాల ప్రలోబాలకు గురి చేస్తారని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజలను డబ్బు, మద్యం మత్తులో ఉంచి తాము గెలవాలనే కుయుక్తులు పన్నుతారని వాటన్నిటిని ప్రజలు గమనించాలని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను, 420 హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. కేంద్రంలో ఉన్న బిజేపి పార్టీ పాసిస్టు విధానాలను అమలు చేస్తూ మతాన్ని, ప్రజల విశ్వాసాలను అడ్డం పెట్టుకొని ఎన్నికలలో లబ్ధిపొందు తుందన్నారు. కాని నిత్యం ప్రజా సమస్యలపైన ఉద్యమాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే మాస్ లైన్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గుర్రం అచ్చయ్య, పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య, డివిజన్ నాయకులు మలీదు నాగేశ్వరరావు, కుర్రా వెంకన్న, రెంటాల యాదగిరి, వీర్ల వెంకట అప్పారావు, మండల కార్యదర్శి ఎడ్లపల్లి ఉపేందర్, నాయకులు చావా నాగ్రయ్య, దొండేటి వెంకటయ్య, తాళ్లూరి వెంకటయ్య, రెంటాల రాందాస్, మాజీ సర్పంచ్ మందటి సంధ్యారాణి, శీలం శ్రీనివాస్, తోట పెద్ద అప్పారావు, పుచ్చకాయల శ్రీనివాసరావు, మందటి వెంకటరమణ, మహంకాళి ఉప్పలయ్య, గుడిశెట్టి మాధవరావు, మహంకాళి వెంకన్న, మారుతి అంజయ్య గుడిశెట్టి వసుమతి. తోట సరోజిని తదితరులు పాల్గొన్నారు..

**.మాస్ లైన్ అభ్యర్థులుగా గుర్రం అచ్చయ్య, ఇస్లావత్ వీరన్నలె ఎన్నిక**

సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఎం. వెంకటాయపాలెం సర్పంచ్ అభ్యర్థిగా గుర్రం అచ్చయ్య, కాసిరాజుగూడెం అభ్యర్థిగా ఇస్లావత్ వీరన్నలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిద్దరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు త్ర్ము పిలుపినిచ్చారు. పార్టీ అభ్యర్థుల గెలుపుకొరకు ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. పార్టీ గౌరవాన్ని కాపాడుకుంటూ పార్టీ సిద్ధాం తపార్టీ సిద్ధాంత వెలుగులో పనిచేయాలని అన్నారు. కలిసి వచ్చే పార్టీలతో సర్దుబాటు చేసుకోవాలని అన్నారు. సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు సభ్యులను గెలిపించాలని రంగారావు పిలుపినిచ్చారు"

## కాంగ్రెస్ నుండి మాస్లైన్‌లో భారీ చేరికలు..

.కాసిరాజుగూడెం గ్రామ పంచాయితీ, వాల్యాతండా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీలో చేరారు. వారందరికి మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పార్టీ జెండాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఇస్లావత్ వీరన్న, ఇస్లావత్ నాగేంద్రబాబు, మహేంద్ర, ఉప్పలయ్య, ఎస్లవత్ ఉదయ్, ధారవత్ ప్రసాద్, ధరవత్ నరేష్, ధారవత్ అరుణకుమార్, ధారవత్ శివాజీ, ధారవత్ వీరేష్, ధారవత్ బాబు చంద్, ధరవత్ వీరన్న, భుక్యా రవికుమార్, ధారవత్ రవీంద్ర, ధారవత్ సురేష్, ధరవత్ లగుపతి, ధారవత్ రవి, ధారవత్ వీరన్న, ధరవత్ వీరన్న, భుక్య శ్రీను, బుఖా వీరబాబు, ధారవత్ నవీన్, ధారవత్ నాగేశ్వరరావు, ధరవత్ క్రాంతి కుమార్,తదితరులు వున్నారు




## జోసెఫ్ మృతి సామాజిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటు.



ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త

మాజీ రిటైర్డ్ లెక్చరర్, కేవీపీఎస్ నాయకులు ఇనపనూరి జోసెఫ్(80) మృతి సామాజిక,ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. మండలంలోని పోలేపల్లి పంచాయతీ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో జోసెఫ్ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు.జోసెఫ్ మృతదేహంపై పోతినేని ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుదర్శన్ రావు మాట్లాడారు... ఖమ్మం జిల్లా సామాజిక,ప్రజా ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించి,అభ్యుదయ సాహిత్యాన్ని కొత్త తరానికి చేరవేయడంలో జోసెఫ్ చేసిన కృషి ఎనలేనిదన్నారు.జోసెఫ్ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.మృతునికి ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.జోసెఫ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కానూరి హిమబిందు,బండి రమేష్,వై.విక్రమ్,మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు,జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్,బండారు రమేష్,నందిపాటి మనోహర్,షేక్ బషీరుద్దీన్,ఎస్.నవీన్ రెడ్డి,బీవీకే ఇంచార్జ్ వై.శ్రీనివాసరావు,రిటైర్డ్ లెక్చరర్ టీ.లక్ష్మినర్సయ్య,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్,నాయకులు నందిగామ కృష్ణ,కేవీ. నవీన్,ఆర్. ప్రకాష్,గోపి,బత్తుల లెనిన్,గుమ్మడి నర్సయ్య,బాబురావు,బీబీ,ఉపేందర్,జలెందర్ తదితరులు ఉన్నారు.

## నేలకొండపల్లి పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిగా పసుపులేటి శ్రీలత

నేలకొండపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:



నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిగా పసుపులేటి శ్రీలత ఎంపికయ్యారు. శనివారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం నందు ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో జరిగిన స్థానిక మేజర్ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో అభ్యర్థిగా పసుపులేటి శ్రీలత ను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీలో విద్యావంతురాలు పసుపులేటి శ్రీలతను భారీ మెజార్టీతో కాంగ్రెస్ శ్రేణులు గెలిపించాలని ఆయన పిలుపు నిచ్చారు. నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి పై మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, మాజీ సర్పంచ్ లు వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, మామిడి వెంకన్న, నాయకులు మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, దోసపాటి చంద్రశేఖర్, వాకా శ్రీనాథ్. ఎస్.కె.సుభాన్ మియా, కడియాల నరేష్. కనమర్లపూడి రమేష్, అయితనబోయిన శ్రీనివాసరావు, చెరుకు రంగయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లు, పసుపులేటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# "రేగా"తో "కారు"కి ముప్పే...

**- కాంతారావుతో బిఆర్ఎస్‌కి లాభామా? నష్టమా?**

**- ఒంటెద్దు పోకడలతో సీనియర్ నాయకుల అసహనం**

**- సమన్వయ లోపంతోనే గత ఎన్నికల్లో ఓటమి**

**- నియోజకవర్గ ఇన్చార్జిలను సైతం లెక్కచేయని వైనం**

**- నియంత పోకడలతో పార్టీకి నష్టం వాటిల్లుతోంది**

**- స్థానిక ఎన్నికల్లో ఇదే పునరావృతం అవుతుందా..?**

**కొత్తగూడెం, నవంబర్ 29 ప్రభాతవార్త:**



సంయుక్త రాష్ట్రంలో మన అస్తిత్వాన్ని కోల్పోతూ... మన ఉద్యోగాలు... మన నిధులు... మన నీళ్లు... అన్నింటిని మనం అనుభవించకుండా వేరే వాళ్లకు ధారాదత్తం చేస్తున్నారు... మన హక్కులను మనం కాపాడుకుందాం అంటూ తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంతో ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీ ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడి ఒంటెద్దు పోకడలు ఇప్పుడు కారు పార్టీకి ముప్పు వాటిల్లేలా మారాయి... అని పలువురు చర్చించుకుంటున్నారు. తాను చెప్పినట్లే వినాలి తనకు తెలియకుండా ఏది జరగకూడదు... పార్టీలో ఎంత సీనియర్ నాయకులు అయినా సరే తనకంటే తక్కువ అనే ధోరణితో నియంత పోకోడలు కారణంగా నియోజకవర్గ ఇన్చార్జిలు జిల్లా అధ్యక్షుడు తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే తనకు నచ్చినట్లు చేసుకుంటూ పార్టీకి తీరని నష్టం చేస్తున్నట్లు కార్యకర్తలు ఆరోపణలు చేస్తున్నారు. నాయకుల సమన్వయ లోపంతోనే గత ఎన్నికల్లో ఓటమి చవిచూసిన సదరి జిల్లా అధ్యక్షుడు తీరు మారకపోవడంతో స్థానిక ఎన్నికల్లోనూ అదే పునరావృతం అయ్యే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. ఉద్యమ పార్టీని బలోపేతం చేస్తున్నట్లు పైపై కార్యాచరణ చేస్తూ ఒంటెద్దు పోకడలతో ఎవరిని కలుపుకోకుండా వాటిని తన భుజస్కంధాలపై మూసుకుంటున్నట్లు కలరంగిస్తున్న సదరు జిల్లా అధ్యక్షుడు.. అతని తీరు మారకపోతే పార్టీ మరింత ఓటమి చవిచూసే ప్రమాదం ఉన్నట్లు కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**- రేగాతో "కారు"కు ముప్పే...**

2022 సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పదవిని చేపట్టిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తీరు ఇప్పుడు పార్టీకి ముప్పుల మారనుందని పలువురు చర్చించుకుంటున్నారు. జిల్లా అధ్యక్ష పదవిని చేపట్టిన నాటి నుండి తాను చెప్పినట్లే జరగాలని జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఇన్చార్జిలు ఉన్నా కానీ వారు ఎవరికి సమాచారం ఇవ్వకుండానే తనకు తోచినట్లు చేస్తూ అందరిని ఇబ్బందులు గురి చేస్తున్నారు అంటూ సొంత పార్టీ వారే చర్చించుకుంటున్నారు. దీంతో సీనియర్ నాయకులు నుంచి తీవ్ర తిరస్కరణ ఎదుర్కొంటున్నారు. అటు పార్టీ అధిష్టానంతో జిల్లాలో తాను పార్టీ బలపటానికి కృషి చేస్తున్నట్లు చెప్పుకుంటూ, స్థానికంగా నాయకులను కలుపుకోకుండా ఉండడంతో పార్టీలో అంతర్గత విభేదాలు తలెత్తుతున్నాయని ప్రస్తుత పరిస్థితులు బహిర్గతం చేస్తున్నాయి.

**- ఒంటెద్దు పోకడలతో సీనియర్ నాయకుల సహనం...**

టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేఖ కాంతారావు ఒంటెద్దు పోకడలతో పార్టీ సీనియర్ నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో కొత్తగూడెం, ఇల్లందు నియోజకవర్గాల పరిధిలోని మండలాల అధ్యక్ష పదవులను తనకు నచ్చిన వారితో భర్తీ చేశారు. అయితే ఈ విషయాలను ఆయా నియోజకవర్గాల ఇన్చార్జిలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే అధిష్టానం ఆదేశాలతో నేతను అధ్యక్షులను నియమించాలని, తన పనిని తాను సమర్థించుకోవడంతో కొత్తగూడెం, ఇల్లందు నియోజకవర్గాల ఇన్చార్జిలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధిష్టానం సూచించిన కానీ స్థానికంగా నియోజకవర్గ ఇన్చార్జి బాధలు నిర్వహిస్తున్న తమను ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మండల అధ్యక్షులు నియమించడం ఏంటని రేగా తీరును ఎండ గడుతున్నారు. తాజాగా శనివారం కొత్తగూడెంలోని జిల్లా పార్టీ కార్యక్రమంలో జరిగిన దీక్ష దివాస్ కార్యక్రమంలో కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు వనమా వేదికపై వెళ్లకుండా సభ ప్రగణంలో నిరసన చేయటానికి సైతం సిద్ధపడినట్లు, జిల్లా సీనియర్ నాయకులు బుజ్జగించటంతో సద్దుమణిగినట్లు పలువురు కార్యకర్తలు చర్చించుకుంటున్నట్లు సమాచారం.

**- తీరు మారకపోతే పార్టీకి ఓటమే...**

జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తన తీరుమారచుకోకపోతే టిఆర్ఎస్ పార్టీకి జిల్లాలో తీరని నష్టం వాటిల్లి ప్రమాదం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు ఆ పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. నాయకుల సమన్వయ లోపంతోనే గత ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఓటమి చవిచూడాల్సి న పరిస్థితి నెలకొందని, ప్రస్తుతం కూడా జిల్లాలో పార్టీ పరిస్థితి అదే విధంగా కొనసాగుతోందని ఇది ఇలానే ఉంటే స్థానిక ఎన్నికల్లో సైతం ప్రజల నుంచి గత ఎన్నికల తీర్పే పునరావృతం అయ్యే ప్రమాదం ఉందని... ఇప్పటికైనా అధిష్టానం పూనుకొని జిల్లాలో ఒంటెద్దు పోగొట్టడంతో పయనిస్తున్న రేఖ కళ్లెం వేసి నియోజకవర్గ ఇన్చార్జిలను కలుపుకొని పార్టీ ఘనవిజయం సాధించేలా చర్యలు తీసుకోవాలని కార్యకర్తలు నాయకులు కోరుకుంటున్నారు.

# కోల్ బెల్ట్‌లో కూత పెట్టనున్న కొత్త రైల్

**- మణుగూరు - రామగుండం రైల్వే లైన్ గ్రీన్ సిగ్నల్**

**- సిద్ధమైన డిపిఆర్ రూ.4వేల కోట్లు మంజూరు**

**- తీరనున్న "మేడారం" భక్తుల కష్టాలు**

**పినపాక నియోజక ప్రతినిది, ప్రభాతవార్త, నవంబర్,29:**







తెలంగాణ రాష్ట్రంలో కోల్ బెల్ట్ ప్రాంతాలను కలుపుతూ కొత్త రైల్ కూత పెట్టనుంది. ఈ మేరకు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న గడ్డం వంశీ కృష్ణ శనివారం మీడియా పూర్తి వివరాలు అందించారు. ఆయన ప్రకటన తెలంగాణ ప్రాంత కోల్ బెల్ట్ వాసులతో పాటు మేడారం భక్తుల్లో సంతోషాన్ని నింపింది. బొగ్గు రవాణాతో పాటు మానవ రవాణా వ్యవస్థ లో కీలక మార్పులు తీసుకు రానుందని ఎంపీ వంశీ క్రిష్ణ ప్రకటించారు. 12 ఏళ్లుగా ప్రతిపాదనలకు మాత్రమే పరిమితమైన మణుగూరురామగుండం ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ కు కేంద్ర రైల్వే శాఖ సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. తన కృషి వల్లే ఈ నూతన ప్రాజెక్టు సాకారం కావటం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు .ఈ రైల్వే లైన్ కు సంభందించి తయారుచేసిన డి పి ఆర్ ఇప్పటికే ఆమోదం పొందినట్లు ప్రకటించారు. రూ 4వేల కోట్లతో పట్టాలెక్కనున్న ఈ రైల్వే లైన్ తో తెలంగాణ కుంభమేళా గా దేశ వ్యాప్త గుర్తింపు ఉన్న మేడారం భక్తులతో పాటు అభివృద్ధి లో వెనుక బాటుకు గురైన మంథని, పెద్దిపల్లి ప్రాంతాలు ఎంతో అభివృద్ధి సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో 4 రైళ్లు మణుగూరు స్టేషన్ లో సందడి చేసి ప్రయాణికులకు సేవలు అందించగా కరోన తరువాత కేవలం ఒక్క రైలు మాత్రమే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు నడుస్తూ ప్రయాణికులకు అందుబాటులో ఉంది. మణుగూరు కొత్త రైలు త్వరలో అందుబాటులోకి వస్తుందన్న తీపి కబురు మనుగడ ప్రశ్నార్థకం గా ఉన్న మణుగూరు కు కొత్త ఊపిరి పోసినట్లే అని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికే మంథని లో రైల్వే లైన్ భూ సేకరణ కు శరవేగంగా పనులు జరుగుతున్నాయి అని సమాచారం.

# విద్యార్థులకు సమయానుకూలంగా భోజనం అందించాలి

**- విద్యార్థులు ఇష్టం వచ్చినట్లు బయటకు వెళ్లకూడదు**

**- ఐటిడిఏ పీవో బీ.రాహుల్**





**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలకు వారి ఆరోగ్య పరిరక్షణతో పాటు మెనూ ప్రకారం సమయానుకూలంగా భోజనం అందించి వారి చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడవలసిన బాధ్యత హెచ్ఎం ఉపాధ్యాయులపై ఉందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శనివారం దుమ్ముగూడెం మండలంలోని కే.రేగుబల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల మరియు కే.గంగోలు, కొంగ వాగు గుంపు జిపిఎస్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆశ్రమ పాఠశాలలోని పరిసరాలు మరియు వంటగది సామాన్లు నిలువ చేసే స్టోర్ రూమ్, డార్మెటరీ, డైనింగ్ హాల్, పిల్లలకు వండిన ఆహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని లకు చదువుతోపాటు మెనూ ప్రకారం మంచి పౌష్టికరమైన ఆహారం అందించాలని, ఆశ్రమ పాఠశాలలో వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించాలని, వంట చేసిన తర్వాత విద్యార్థినిలకు సరఫరా చేసేముందు ఉపాధ్యాయులు మరియు పనిచేసే సిబ్బంది తిన్న తర్వాతనే వారికి వడ్డించాలని అన్నారు. విద్యార్థినిలు ఉపాధ్యాయులకు చెప్పకుండా ఎవరు ఇష్టం వ్చనట్టు బయటకు వెళ్లకూడదని, ఖాళీ సమయాలలో కెరీర్ గైడెన్స్ కి సంబంధించిన చార్టులు పరిశీలించి భవిష్యత్తులో మీరు ఏ రంగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో ఇప్పటినుంచే ప్రిపేర్ కావాలని విద్యార్థినిలకు సూచించారు. అనంతరం జిపిఎస్ పాఠశాలలను పరిశీలించి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు పిల్లలు ఏ విధముగా రాస్తున్నది చదువుతున్నది వారి ద్వారా బోర్డుపై రాయించి వాటికి సంబంధించిన పదముల అర్థాలను అడిగి తెలుసుకున్నారు. జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికల విద్యాభ్యాసం పునాది నుండి పటిష్టంగా ఉంచడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగినందున ఉపాధ్యాయులు తప్పనిసరిగా వెనుకబడ్డ పిల్లలను గుర్తించి వారు వర్క్ బుక్ లోని అంశాలు పదములు కూడికలు తీసివేతలు సక్రమంగా చేసేలా తర్ఫీదు ఇవ్వాలని అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రేగుబల్లి పాఠశాల హెచ్ఎం సావిత్రి, వార్డెన్ పార్వతి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు గ్రామపంచాయతీ ఎన్నిక ప్రక్రియ నిలిపివేత..

**- జిల్లా కలెక్టర్ నితీష్ వి పాటిల్ ఆదేశాలు జారీ**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 29:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు గ్రామ పంచాయతీ ఎన్నిక ప్రక్రియను నిలిపివేస్తూ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ స్థానిక మండల పరిషత్ అధికారులకు శనివారం ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో హైకోర్టులో పెండింగ్లో ఉన్న కేసు కారణంగా జూలూరుపాడు గ్రామ పంచాయతీ ఎన్నికకు సంబంధించి ఎలాంటి ప్రక్రియ చేపట్టరాదని, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఎటువంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించారు. జూలూరుపాడు గ్రామ పంచాయతీ గతంలో మధిర తాలూకాలో ఉన్నందున దాన్ని ఏజెన్సీ పంచాయతీగా ప్రకటించడం సరికాదని జూలూరుపాడు గ్రామానికి చెందిన రామారావు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలోనే జూలూరుపాడు గ్రామ పంచాయతీకి సంబంధించిన పిటిషన్ హైకోర్టులో ఉన్నందున ఎన్నికల ప్రక్రియ నిలిపి వేయాలంటూ మండల అధికారులకు కలెక్టర్ ఆదేశాలు పంపారు.



# ప్రధాన పార్టీలు గెలుపు సవాల్ పై ఎవరి ధీమా వారిదే

**సర్పంచ్ స్థానాలలో పాగాకు పార్టీల తహతహ. మద్దతుదారులను గెలిపించుకునేందుకు వ్యూహాలు. ఆసక్తికరంగా మారుతున్న పంచాయతీ పోరు.ప్రభుత్వ సంక్షేమ పథకాలపైనే కాంగ్రెస్ ఆశలు. బీసీ ఓట్లపై ప్రతిపక్షాల గురి.42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మాట తప్పిందని ప్రచారం.కాంగ్రెస్ కు సవాల్..బీఆర్ఎస్ కు జీవన్మరణం.**




ఏన్కూరు,నవంబర్ 29, ప్రభాతవార్త :

ప్రధాన పార్టీలకు గెలుపు సవాలుగా మారింది.పార్టీలకతీతంగా జరిగే పల్లె పో రులో పార్టీ జెండాని ఎగురవేయాలని తహతహలాడుతున్నాయి.తమ పార్టీ మద్దతుదారులను బరిలో దించేందుకు గ్రామాలలో నేతలు మంతనాలు జరు పుతున్నారు.ప్రజల్లో పలుకుబడి..ఆర్థిక స్తోమత ఉన్న అభ్యర్థుల కోసం వెతు కుతున్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు..అభివృద్ధి నినాదంగా పల్లెల్లో పాగా వేసేందుకు అధికార కాంగ్రెస్ పావులు కదుపుతుండగా..బీసీ జెండానే..ఏజెం డాగా ప్రతిపక్షాలు పల్లె పోరులో కాంగ్రెస్ ను ఢీకొట్టేందుకు సిద్ధమవుతున్నా యి.వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని..పార్టీ పునాదులను పటిష్టం చేసుకునే దిశగా అన్నిపార్టీలు ఈఎన్నికలను సవాలుగా తీసుకుంటున్నాయి. పార్టీల ఫోకస్...గ్రామ పంచాయతీ ఎన్నికలు పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్నారు.పార్టీ గు ర్తులు..రాజకీయ హామీలు లేకుండా..సర్పంచ్..వార్డు స్థానాలకు అభ్యర్థులు బరిలో దిగుతున్నారు.అయితే పల్లె పోరులో పై చేయి సాధించేందుకు ఆయా పార్టీల నేతలు తమ మద్దతుదారులను బరిలో దించుతున్నారు.ఖమ్మంజిల్లా లో 584 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు.గత సర్పంచ్ ఎ న్నికలలో జిల్లాలో మెజార్టీ స్థానాలను అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ కైవ సం చేసుకుంది.ఏ పార్టీ మద్దతు లేకుండా స్వతంత్రంగా గెలిచిన సర్పంచులు కూడా అభివృద్ధి కోసం..గులాబి కారెక్కారు.ప్రస్తుతం జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మె ల్యేలే ఉన్నారు.దీంతో మెజార్టీ పంచాయతీలను హస్తగతం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యూహాలను అమలు చేస్తుంది.తమ నియోజకవర్గా లలో అభ్యర్థులను ఖరారు చేసే పనిలో ఉన్నారు.పోటీ ఎక్కువగా ఉన్న గ్రా మాలలో పోటీదారుల మధ్య రాజీ ప్రయత్నాలు చేస్తున్నారని..సర్పంచ్ పదవి నుంచి తప్పుకుంటే..ఎంపీటీసీకి అవకాశం ఇస్తామని కొన్ని చోట్ల హామీలు ఇ స్తున్నారని సమాచారం.మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థులకు దీటుగా బరిలో దిం చేందుకు బీఆర్ఎస్ కూడా ఆర్థికంగా బలమైన నేతలను..పార్టీకి నమ్మకంగా ఉన్న వారినిగుర్తించి టికెట్లు కేటాయిస్తున్నారు.ఆయా మాజీ ఎమ్మెల్యేలుమం డలాల వారీగా సమావేశాలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేసే ప్రక్రియ లో ఉన్నారు.అయితే బీజేపీ స్థానిక ఎన్నికలలో పోటీకి సిద్ధంగా ఉన్నప్పటికీ నేతల మధ్య సమన్వయం లేదనే టాక్ వినిపిస్తుంది.ఏ జెండా ఇలా..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల అవుతున్న నేపథ్యంలో జరుగు తున్న ఎన్నికలు కావడంతో ఆ పార్టీ ప్రజా తీర్పును తమకు అనుకూలంగా వచ్చేలా..ప్రయత్నాలు చేస్తుంది.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పా టు..గ్యాస్ సబ్సిడీ..200 యూనిట్లు ఫ్రీ విద్యుత్ తదితర సంక్షేమ పథకాలతో తమను ప్రజలు ఆదరిస్తారనే ఆశతో కాంగ్రెస్ శ్రేణులు ఉన్నాయి.సన్నబియ్య ము..సన్న వడ్లకు 500 రూపాయలు సబ్సిడీ బోనస్..కూడా ఓట్లు వస్తాయనే ధీమాతో కాంగ్రెస్ ఉంది.అన్నింటికి మించి ఇందిరమ్మ కానుక చీరతో పల్లె పో రులో మహిళలు మద్దతుగా నిలుస్తారని కాంగ్రెస్ అంచనా వేస్తుంది..ఇక ప్రతి పక్షాలు ప్రధానంగా బీసీ రిజర్వేషన్లపై..కాంగ్రెస్ ను ఇరకాటములో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి.కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల ఆమ లుపై కాంగ్రెస్ ను నిలదీస్తున్నాయి.ఇటీవల జరిగిన సభల్లో కేటీఆర్ బీసీ రిజ ర్వేషన్లపై కాంగ్రెస్ మోసం చేశారని ధ్వజ మెత్తిన సంగతి తెలిసిందే.42 శాతం అని హామీ ఇచ్చి..కనీసం17 శాతం కూడా రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వడం లే దని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి ఎంతో కీలకము..గ్రామపంచాయతీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్టాత్మకంగా మారగా..బీఆర్ఎ స్ కు జీవన్మరణ సమస్యగా మారాయి.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్ల కావస్తున్న క్రమంలో జరుగుతున్న ఎన్నికలు కావడంతో గెలుపు ఆ పార్టీకి ప్ర తిష్టాత్మకంగా మారింది.ప్రభుత్వం ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజలు ఇచ్చే తీర్పు గా భావించే అవకాశం ఉంటుంది.దీంతో మెజార్టీ సర్పంచ్ స్థానాలను గెలుచు కోవడం ఆ పార్టీకి సవాల్ గా మారింది.బీఆర్ఎస్ కూడా స్థానిక ఎన్నికలు జీవ న్మరణ సమస్యగానే మారుతున్నాయి.2023 అసెంబ్లీ ఎన్నికల ఓటమి తరు వాత వరుసగా వస్తున్న అన్ని ఎన్నికలలో ఓటమిని ఎదుర్కొంటుంది.జిల్లాలో బలమైన నేతలు..క్యాడర్ ఉన్నప్పటికీ పార్లమెంట్ ఎన్నికలలో ఓటమిని గు లాబి శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు.రాష్ట్రంలో పలుచోట్ల జరిగిన ఎమ్మె ల్సీ..ఎమ్మెల్యే..ఉపఎన్నికలలో వరుస ఓటములు గులాబీని కుంగతీశాయి. దీంతో సర్పంచ్ ఎన్నికలలో గెలిస్తే నే క్యాడర్ కారులోనే ప్రయాణించే అవకాశ ము ఉందని..లేదంటే ప్రత్యామ్నాయం చూసుకునే అవకాశము లేకపోలేదనే ఆందోళన గులాబీ నేతల్లో వ్యక్తం అవుతుంది.సర్పంచ్ ఎన్నికల్లో గెలుపు ఆ పార్టీకి జీవన్మరణంగా మారిందనే టాక్ వినబడుతుంది.ఇక బీజేపీ గతంలో కూడా గ్రామాలలో పెద్దగా సర్పంచ్ లను గెలిపించుకున్న దాఖలాలు లేవు.అ యితే ఈసారి ఉనికిని చాటుకునే ప్రయత్నాలు చేస్తుంది.

## మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం



కామేపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:

కామేపల్లిలో ఇటీవల గుండెపోటుతో మృ తి చెందిన జర్నలిస్టు ముక్తి సాంబశివరా వు కుటుంబానికి కామేపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 11 వేల రూపాయల ఆర్థిక సహాయం ను భార్య జ్యోతి,మృతుడి తం డ్రి ముత్తయ్యకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ కోటగి రి రాము మాట్లాడుతూ మంచి మిత్రుని కోల్పోయామని అన్నారు.కుటుంబ సభ్యుల కు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సాంబశివరావు చిత్రపటానికి క్లబ్ సభ్యు లు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలుముల రమేష్,గౌరవ అధ్యక్షులు తెల్లబోయిన రాము,గౌరవ సభ్యులు కొర్ర గోపి,రాయల బిక్షమయ్య,సిహెచ్ శ్రీనివాసరావు,ఉపా ధ్యక్షులు మేకల మల్లికార్జున్ రావు,ప్రధా న కార్యదర్శి షేక్ ఇబ్రహీం,కోశాధికారి కొమ్మినేని శివ,గౌరవ సభ్యులు బండి గురునాథం,బత్తుల వెంకటేశ్వర్లు,సహా య కార్యదర్శి గుండ్ల సుధాకర్ తదితరు లు పాల్గొన్నారు

## వరి కోతలు,తూర్పార పట్టడం పట్ల జాగ్రత్త వహించండి



కామేపల్లి,నవంబర్ 29 ప్రభాతవార్త:

గ్రామాల్లో వరి కోతలు,తూర్పార పట్టడం పట్ల రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవా లని మండల వ్యవసాయ అధికారి బి. తారా దేవి కోరారు.శనివారం కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో వరి కోతలు అవుతున్న వరి పొలాలను ఆమె సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె కూలీలతో కలిసి వరి పంట కోశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యాన్ని తూర్పార పట్టుకొని కనీస నాణ్యత ప్రమాణాలు పా టించి 17 శాతం తేమ వచ్చేటట్లు ఆరబె ట్టుకోని కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లి తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరను పొందాల ని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రైతులు లాకావత్ శ్రీనివాస్, భానోత్ సుమ, భారతి, రవి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప క్షేత్రంలో 31వ మండల పూజా మహోత్సవం

**41 రోజులు ప్రతి బుధవారం భజన పడి పూజ**

**మాల ధరించిన స్వాములకు నిత్య అన్నదానం**

వైరా పట్టణంనవంబరు 29 (ప్రభాతవార్త,

వైరా హరిహార సుత అయ్యప్ప క్షేత్రంలో 31 వ మండల పూజలు ప్రారంభమయ్యాయి. జ్యోతి స్వరూపుడు శక్తి రూపుడు హరిహార సుతుడు పంచ గిరీసుడు మంగళమూర్తి అయ్యప్ప స్వామి దీక్ష అందరికీ మోక్షదాయకం స్వామియే శరణమయ్యప్ప స్మరణ శుభదాయకం మనసారా అయ్యప్ప స్వామి కొలవడమే ఈ దీక్ష పరమార్ధం మండల కాలంలో దీక్ష పూర్తి చేసిన స్వాములు టెంకాయ అనే దేహంలో ఆత్మ అనే ఆవు నెయ్యి







పోసి శబరిమల మోసు కెళ్ళి అయ్యప్పకు సమర్పించడం ఈ దీక్ష ప్రత్యేకత. ఈ దీక్ష మతసామరస్యానికి ప్రతీక కులం మతం చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించడమే దీక్ష పరమార్థం. దీక్ష కాలంలోనే కాదు ఆ సుగుణాలను జీవితాంతం పాటించాలని చెబుతుంది రోజుల్లో ఒకసారి బిక్ష మరోసారి అల్పాహారం రెండు సార్లు చన్నిటి స్నానం నేలపై నిద్రించాలని కఠిన నియమాల తోరణం ఈ దీక్ష అందుకే ఈ నియమాలను చిరునవ్వుతో ఆచరించే అయ్యప్ప దీక్షాపరుడు ఒక్కడు కనిపించిన మనసారా మొక్కు తున్నడటం చూస్తుంటాం పెరుగుతున్న సం ఖ్య స్వామి వారి భక్తి పారవశ్యంతో మునిగి తేలుతున్న దీక్షాపరుల సంఖ్య యాట పెరుగుతూనే ఉంది ప్రతి సంవత్సరం కార్తీకమాసం ఆరంభానికి ముందే దీక్షాపరులు సందడి కనిపిస్తుంది . ఈసారి ఇప్పటికే 108 రోజులు దీక్షను పలువురు చేపట్టగా 61 41 రోజులు దీక్ష లు చేపట్టారు. శాస్త్రీయంగాను ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూర్చే దీక్షలు ఇక్కడ ఆలయంలో ప్రత్యేకతలు చన్నీటితో స్నానం మాల ధరించిన స్వాములంతా చన్నిటి స్నానం ఆచరించాలి వేకువజామున బ్రహ్మ ముహూర్తం లోనే స్నానం చేసి సూర్యోదయంలో పూజ ముగించాలి సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత మళ్లీ చన్నీటితో స్నానం చేసి సంధ్యా పూ జకు కూర్చోవాలి మల విసర్జనకు వెళితే మళ్ళీ స్నానం చేసి స్వామివారి శరణు ఘోష చెప్పి హారతి తీసుకోవాలి కటిక నేలపై నిద్రించాలి. పడిపూజ దీక్షాపరు లతో పాటు భక్తులు అయ్యప్ప స్వామి పడి పూజ నిర్వహించి తమ భక్తిని చాటుకుంటారు అరటి కొమ్మలు తీసుకొచ్చి స్వామివారి మండపం పడి చేస్తారు 18 గుణాలతో పోలి ఉన్న 18 మంది దేవతామూర్తులను మెట్ల రూపంలో పెట్టి పూజిస్తారు. మాల ధరించిన స్వామి తల్లిదండ్రులను పూజించి అష్టదిక్పాలుకలను నవగ్రహాలను పంచభూతాలను పూజించి మండపంలో దేవతామూర్తుల చిత్రపటాలను ప్రతిష్టిస్తారు మెట్ల పూజ ఆరంభంలోనే కలశాన్ని ప్రతిష్టించి కుటుంబ సభ్యులతో మాల ధరించి అయ్యప్ప స్వామి సంకల్పం చేసి గణపతి పూజతో పడిపూజ ఆరంభిస్తారు. గురు స్వామి పడి పూజా కార్యక్రమం నిర్వహిస్తే పూజకు వచ్చిన స్వాములంతా భజనలు చేస్తారు మాల ధరించిన స్వాములు విధిగా అరకు పైగా పడిపూజల్లో పాల్గొనాలని గురుస్వాములు సూచిస్తున్నారు 31వ మండల పూజ మహోత్సవం అయ్యప్ప క్షేత్రంలో 31 మండల పూజ మహోత్సవం నిర్వహిస్తున్నారు పూజలు ప్రత్యేక నవరస అభిషేకాలు సువర్ణ పుష్పార్చన గోత్రనామార్చిన పూజలు నిర్వహిస్తామని ఆలయ పూజారి తెలిపారు 41 రోజులు ప్రతి బుధవారం భజన పడిపూజ గుడి సేవ కార్యక్రమాలు ఉంటాయని మండల పూజల్లో 41 రోజులు అయ్యప్ప మాల ధరించిన స్వాములకు నిత్య అన్నదానం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు